ప్రజాశక్తి

బుధవారం 1 మే 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

'ప్రకాశం'ను ఫార్మాహబ్‌గా మారుస్తా..

- సంవత్సరం లోపు 'వెలిగొండ' పూర్తి
- నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తాం
- యువగళం సభలో నారా లోకేష్ వెల్లడి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ప్రకాశం జిల్లా ఫార్మా హబ్‌గా మారుస్తామని, నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ఒంగోలు ఏ1 కన్వెన్షన్ హాలు ఎదురుగా యువగళంలో భాగంగా యువతతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. యువగళం ▶ 2లో

దామచర్ల జనార్ధన్‌తో కలిసి మాట్లాడుతున్న లోకేష్

జగన్ చెప్పేవన్నీ బూటకాలే..

- సత్య, స్వామి కృష్ణార్జునుల్లా పనిచేస్తున్నారు..
- హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ

ప్రజాశక్తి-మర్రిపూడి

జగన్మోహన్‌రెడ్డి పరిపాలన అంతా దోపిడీలు, దౌర్జన్యాలు, అహంకారపూరితమైన వ్యవహార శైలితో సాగుతుందని, జగన్ చెప్పేవన్నీ బూటకపు మాటలేనని ప్రముఖ సినీనటుడు, హిందూపురం శాసనసభ్యులు, నందమూరి బాలకష్ణ కొండపి నియోజకవర్గ ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా టిడిపి-జనసేన-బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డికి మద్దతు తెలుపుతూ ప్రముఖ సినీనటుడు హిందూపురం శాసనసభ్యులు, నందమూరి బాలకృష్ణ మంగళవారం మర్రిపూడిలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడారు. జగన్మోహన్‌రెడ్డికి ప్రకాశం జిల్లాలో స్వామిపై, శ్రీనివాసరెడ్డిపై పోటీ చేసే నాయకులు దొరక్క ఇతర ప్రాంతాల నుంచి ట్రాన్స్‌ఫర్ మీద తెచ్చుకొని పోటీ చేయించడం ▶ 2లో

మాట్లాడుతున్న బాలకృష్ణ

చంద్రబాబుకు ఓటేస్తే..

సంక్షేమ పథకాలు ఆగిపోతాయి..

మాట్లాడుతున్న సిఎం జగన్

జగన్ సభకు హాజరైన జనం

- ప్రతి ఇంటికీ పథకాలు రావాలంటే వైసీపీకి ఓటెయ్యాలి..
- గతంలోనూ ఇలాగే చెప్పి చంద్రబాబు మోసం చేశాడు
- మరోసారి ప్రజలు మోసపోవద్దు
- టంగుటూరు బహిరంగ సభలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-శింగరాయకొండ

రాష్ట్రంలో చంద్రబాబు నాయుడుకి ప్రజలు ఓటు వేస్తే సంక్షేమ పథకాలు మొత్తం ఆగిపోతాయని.. అదే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ఇప్పటివరకు ఇస్తున్న సంక్షేమ పథకాలన్నీ కొనసాగుతాయని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం నాడు కొండేపి నియోజకవర్గంలోని టంగుటూరులో ఎన్నికల ప్రచార సభ నిర్వహించారు. జాతీయ రహదారి వద్ద జునో బేకరీ వద్ద హెలికాప్టర్ దిగి అక్కడ నుంచి టంగుటూరు సెంటర్లో బస్సు మీద నుంచి ప్రజలతో మాట్లాడారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఫ్యాను గుర్తుపై ▶ 2లో

ప్రచారంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పర్చూరు అభ్యర్థి శివశ్రీలక్ష్మి జ్యోతి

ఇండియా వేదికను గెలిపించుకుందాం

- కాంగ్రెస్ పర్చూరు అభ్యర్థి శివశ్రీలక్ష్మి జ్యోతి

2లో ▲

చంద్రబాబుకు ఓటు వేస్తే సంక్షేమ పథకాలు ఆగిపోతాయి..

(మొదటిపేజీ తరువాయి)

ఓటు వేయాలని సూచించారు. ఫ్యాను గుర్తు మీద ఓటు వేయడం వల్ల వాలంటరీ వ్యవస్థ కొనసాగుతుందని, పేదవాడికి న్యాయం జరుగుతుందని చెప్పారు. లంచగొండి పాలన ఉండదని, పేదవాడు తల ఎత్తుకునే విధంగా పాలన జరుగుతుందని పేర్కొన్నారు. నాయకుడంటే ప్రజల్లో నమ్మకం ఉండాలని, చెబితే చేస్తాడనే నమ్మకం ప్రజలకు కల్పించాలని, మంచి చేశాను కాబట్టి ప్రజల్లోకి వచ్చి ఓట్లు అడుగుతున్నానని అన్నారు. 14 సంవత్సరాలు అధికారంలో ఉన్న చంద్రబాబు ప్రజలకు ఏం చేశారో చెప్పాలన్నారు. పేదవాడి భవిష్యత్తు మార్చేసే విధంగా తాము పని చేస్తామని వివరించారు. ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో చంద్రబాబును నమ్మి మోసపోవద్దని వివరించారు. చంద్రబాబుకు ఓటేస్తే చంద్రముఖికి ఓటేసినట్టేనని పేర్కొన్నారు. ఎవరు ఎలాంటి నాయకులో తెలుసుకొని ప్రజలు ఓట్లు వేయాలని సూచించారు. గత ఎన్నికల్లో బాబు వస్తే జాబు ఇస్తామని చెప్పి మోసం చేశారని వివరించారు. అప్పుడు బాబు వస్తే ఎంతమందికి జాబు ఇచ్చారో చెప్పాలన్నారు. బాబు 32,000 ఉద్యోగాలు ఇచ్చాడని.. అదే జగన్ రెండు లక్షలా 31 వేల ఉద్యోగాలు ఇచ్చారని గుర్తు చేశారు. ప్రతి గ్రామంలో సచివాలయం, ఆసుపత్రుల ఏర్పాటు, నాడు-నేడు ద్వారా పాఠశాలల అభివద్ధి జరిగిందన్నారు. వ్యవసాయమే దండగని చెప్పిన చంద్రబాబు మళ్లీ రైతు రుణమాఫీ అంటూ కల్లబొల్లి మాటలతో వస్తున్నారని చెప్పారు. రైతు రుణమాఫీ అని బంగారం విడిపిస్తానని చెప్పిన బాబు గతంలో మాట తప్పాడన్నారు. గతంలో బ్యాంకులో బంగారం బయటికి వచ్చిందో, లేదో చెప్పాలని ప్రజలను అడిగారు. రైతులను మోసం చేసిన చంద్రబాబుకు ఓటేస్తారో, జగన్‌కు ఓటేస్తారో తెలుసుకోవాలని రైతులకు వివరించారు. నిమ్మగడ్డ చేత ఎన్నికల కమిషనర్‌కి లెటర్లు పెట్టించి అవ్వ తాతలను పెన్షన్ రానీకుండా ఇబ్బందులు పెడుతుంది చంద్రబాబు కాదా.? అని ప్రశ్నించారు. 2014లో డ్వాక్రా రుణమాఫీ అని చెప్పి మోసం చేసింది చంద్రబాబు కాదా.? అని పొదుపు సంఘాల మహిళలు తెలుసుకోవాలన్నారు. ఇంటికి ఒక ఉద్యోగం పేరుతో మోసం చేశారని వివరించారు. ఐదు సంవత్సరాల చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఒక్క సెంటు కూడా స్థలం ఇవ్వలేదని, మూడు సెంట్లు ఇస్తానని చెప్పి మోసం చేసింది చంద్రబాబు కాదా.? అని ప్రశ్నించారు. కొండపి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌కు, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి కొండపి ప్రజలు అండగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు తలసిల రఘురాం, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఆదిమూలపు సురేష్, ఒంగోలు అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి, జూపూడి ప్రభాకర్‌రావు, వరికూటి అశోక్‌బాబు, టీజే సుధాకర్, డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇండియా వేదికను గెలిపించుకుందాం..

కాంగ్రెస్ పర్చూరు అభ్యర్థి నల్లగొర్ల శివశ్రీలక్ష్మీజ్యోతి

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి-జనసేన-బిజెపి కూటమితో పాటు వైసిపి ప్రభుత్వాన్ని ఓడించి ఇండియా వేదికను గెలిపించుకుందామని కాంగ్రెస్ పర్చూరు అభ్యర్థి నల్లగొర్ల శివ శ్రీలక్ష్మి జ్యోతి పిలుపు నిచ్చారు. మంగళవారం మార్టూరు పట్టణం లోని హనుమంతరావు కాలనీ, అంబేద్కర్ కాలనీ, క్వారీ గుంటల్లో రాష్ట్ర పిసిసి ప్రధాన కార్యదర్శి పేరం ప్రభాకర్, సిపిఎం నాయకులు బత్తుల హనుమంతరావు, కాంగ్రెస్ నాయకుల తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పదేళ్లుగా టిడిపి,వైసిపి ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను స్థానికులకు వివరించారు. కేంద్రంలో బిజెపి,రాష్ట్రంలో టిడిపి,వైసిపి ప్రభుత్వాలు ప్రజలను నట్టేట ముంచాయన్నారు. బిజెపికి కొమ్ము కాస్తున్న టిడిపి వైసిపి రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టాయన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివద్ధి చెందాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నల్లగొర్ల వెంకట రామరాజు, సిపిఎం నాయకులు బత్తుల హనుమంతరావు, ఎనికపాటి రాంబాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ మౌలాలి,సంపత్ కుమార్, గొట్టిపాటి పవన్ కుమార్, సనావుల్లా, మహమ్మద్ గని కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

కాంగ్రెస్ పార్టీతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బూదాల అజితారావు అన్నారు. మంగళవారం మండలంలోని వై చెర్లోపల్లి, చిలకచర్ల, నల్లగుంట్ల, కొర్రపోలు, పెద్ద మంతనాల తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అజితారావు మాట్లాడుతూ వైసీపీ, టిడిపి నాయకులు నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించి తమ స్వప్రయోజనాలు చూసుకున్నాయని ఆరోపించారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలన్నా, ఎస్సీ, ఎస్టీ,

ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న అజితారావు

బీసీ, మైనార్టీల జీవితాల్లో వెలుగులు నింపాలన్నా అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. జరుగనున్న ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపి అభ్యర్థి ఈదా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ రాజయ్య యాదవ్, నాయకులు జంగ్లీ వెంకటేశ్వర్లు, జబ్బార్, కాకర్ల రాజయ్య, సిపిఎం నాయకులు తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ప్రకాశం'ను ఫార్మా హబ్‌గా మారుస్తా

(మొదటిపేజీ తరువాయి)

కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన నారా లోకేష్‌తో ఫొటోలు దిగేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు, యువతీ, యువకులు పోటీపడ్డారు. కార్యక్రమానికి జర్నలిస్టు గోపి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. అనంతరం జరిగిన సభలో నారా లోకేష్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు వైసిపి ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్నారని, దీంతో అలవికాని హామీలను సిఎం జగన్మోహన్ రెడ్డి గుప్పిస్తున్నారన్నారు. వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు తెలుగుదేశం పార్టీ, జనసేన, భారతీయ జనతా పార్టీలు కంకణం కట్టుకున్నాయన్నారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం వచ్చాక ఐదేళ్లలో యువతకు 20లక్షల ఉద్యోగాలు ఇచ్చి తీరుతామన్నారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆగిపోయిన అమరావతి పనులు ప్రారంభిస్తామన్నారు. ఐటి క్యాపిటల్ గా విశాఖను అభివద్ధి చేస్తామన్నారు. ఒక్క నెల ఓపిక పట్టండని, విద్యార్థులకు పాత ఫీజు రీఎంబర్స్ మెంట్ అమలుచేస్తామన్నారు. వన్ టైమ్ సెటిల్ మెంట్ ద్వారా హాల్ టిక్కెట్లు, మార్కుల లిస్టులు ఇప్పిస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలో కెజి నుంచి పిజివరకు పాఠ్యాంశాలు ప్రక్షాళన చేసి విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తామన్నారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారిని వదిలిపెట్టనని నారా లోకేష్ హెచ్చరించారు. ఏ అధికారులు చట్టాన్ని ఉల్లంఘించారో వారిపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేసి జైలుకు పంపుతామని చెప్పారు. ప్రకాశం జిల్లాను గుండెల్లో పెట్టుకుని చూసే బాధ్యత తీసుకుంటానన్నారు. వెలుగొండ ప్రాజెక్టు, కాల్వలు తొలి ఏడాది పూర్తిచేసి, సాగు-తాగునీరు అందిస్తామన్నారు. నేషనల్ ఇండస్ట్రియల్ మాన్‌ప్యాక్చరింగ్ జోన్ కు గతంలో భూకేటాయింపులు చేశామని, ప్రజా ప్రభుత్వ, వచ్చాక అక్కడ పరిశ్రమలు తెస్తామన్నారు. ప్రకాశం జిల్లాను ఫార్మాహబ్ చేసే బాధ్యత తాను తీసుకుంటానని తెలియజేశారు. దామచర్ల జనార్దన్ రూ.2500 కోట్లతో ఒంగోలును అభివద్ధి చేశారన్నారు. గత ఎన్నికల్లో మీరు బెట్టింగ్ స్టార్ ను గెలిపించారని, ఒంగోలు ప్రజలు ఎవరు కావాలో ఆలోచించాలన్నారు. దామచర్ల జనార్ధనరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఒంగోలును దత్తత తీసుకొని అభివద్ధి చేయండి

టిడిపి-బిజెపి-జనసేన కూటమి అభ్యర్థి దామచర్ల జనార్దనరావు మాట్లాడుతూ ఒంగోలును దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలని నారా లోకేష్‌ను కోరారు. గత ప్రభుత్వ హయాంలో 2600కోట్లతో అభివద్ధి చేశామని, తాగునీటి పథకానికి 165 కోట్లు వెచ్చించామన్నారు.

కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్, బిజెపి నాయకులు పివి శివారెడ్డి, యానం చిన్నయోగయ్య యాదవ్, మంత్రి శ్రీనివాసరావు, కామేపల్లి శ్రీనివాసరావు, వై.శశికాంత్ భూషణ్, చుండి శ్యామ్, రావుల పద్మజ, నాళం సరసమ్మ, పసుపులేటి సునీత, కె.కుసుమ కుమారి, టిడిపి-బిజెపి,-జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్ చెప్పేవన్నీ బూటకాలే..

(మొదటిపేజీ తరువాయి)

పిరికిపంద చర్య అన్నారు. అవినీతి మరకలేని మాగుంట శ్రీనివాసరెడ్డి, స్వామి కావాలో, లేక ఇతర ప్రాంతాల నుంచి వ్యాపారాల కోసం వలస వచ్చిన రాజకీయ నాయకులు కావాలో తేల్చుకోవాల్సిన సమయం వచ్చిందన్నారు. కొండపి నియోజకవర్గ ప్రజలు చాలా తెలివైన వాళ్ళని, అందుకే స్థానికుడైన స్వామిని ఇప్పటికి రెండుసార్లు గెలిపించారని, రేపు హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా నిలబెట్టడం ఖాయం అనిపిస్తుందని చెప్పారు. కొండపి ప్రజల జీవనాడి అయిన సంఘమేశ్వర ప్రాజెక్టును వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లు గడిచినా ముందుకు తీసుకెళ్లలేకపోయిందని ఆరోపించారు. వచ్చే మన ప్రభుత్వంలో యుద్ధ ప్రాతిపదికన సంగమేశ్వర ప్రాజెక్టును పూర్తి చేసి కొండపి నియోజకవర్గ ప్రజలకు తాగునీరు, సాగునీరు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని తెలిపారు. కొండపి నియోజకవర్గంలో దామచర్ల సత్య, డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి కష్టార్జునుల్లాగా కలిసి పనిచేసి తెలుగుదేశం పార్టీని రక్షించుకునేందుకు అనునిత్యం కష్టపడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దామచర్ల సత్య, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి, కొండపి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, మాజీ శాసనసభ్యులు అచ్యుత్ కుమార్, నియోజకవర్గ పరిశీలకులు అడకా స్వాములు, జనసేన నాయకులు కనపర్తి మనోజ్ కుమార్, బిజెపి నాయకులు బాలకోటయ్య పాల్గొన్నారు.

సంతనూతలపాడులో ప్రచారం

సంతనూతలపాడు: నందమూరి బాలకృష్ణ మంగళవారం రాత్రి సంతనూతలపాడు బస్టాండ్ సెంటర్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ జగన్‌కు పిచ్చి బాగా ముదిరిందన్నారు. ఇక్కడ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరుగు నాగార్జున వేమూరులో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. బాపట్ల ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న కృష్ణప్రసాద్ తనకు బాల్యమిత్రుడని, ఎమ్మెల్యే అభ్యర్థి విజయ్‌కుమార్ ఈ జిల్లా వాసి, స్థానికుడని, వారిద్దరినీ గెలిపించాలని కోరారు. ఆయన వెంట బీఎన్.విజయ్‌కుమార్, తెనేటి కష్ణప్రసాద్ ఉన్నారు.

శ్రీయుత డిస్ట్రిక్ చిట్ రిజిస్ట్రారర్ ఆఫీసు వారు, ఒంగోలు

డిస్పూట్ నెం: 82/2023

ఎస్ఎస్ఎస్ చిట్ ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మార్కాపురం బ్రాంచి రిప్రజెంటెడ్ బై ఇట్స్ లీగల్ ఆఫీసర్ ...పిటీషనర్

వర్సెస్

ఎ1) నంద్యాల సుధాకర్
ఎ2) మరాబత్తుని వెంకట రాజేశ్
తండ్రి: వెంకట రమణ, వయసు: 54 సం॥, హిందూ, పోలీసు కానిస్టేబుల్, డోర్ నెం: 1-41, పోరుమామిళ్లపల్లె గ్రామం, చిన్న కంభం పోస్టు, కంభం మండలం, ప్రకాశం జిల్లా ...రెస్పాండెంట్స్

పై నెంబరు డిస్పూట్ నెం: 82/2023లో రెస్పాండెంట్స్ అయిన మీరు శ్రీయుత డిస్ట్రిక్ చిట్ రిజిస్ట్రారర్ ఆఫీసు ద్వారా పంపిన నోటీసులు తీసుకోనందున డిస్ట్రిక్ చిట్ రిజిస్ట్రారర్ ఆఫీసు, ఒంగోలు వారు మీకు నోటీసు నిమిత్తం తేదీ: 17-05-2024న వాయిదా వేసి సదరు వాయిదాను ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయమని ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు.

కావున మీరు ఆ రోజు ఉదయం 10:30 గంటలకు పైన తెలిపిన ఆఫీసులో మీరు స్వయముగా గానీ లేదా న్యాయవాది ద్వారా హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేని యెడల పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీయుత డిస్ట్రిక్ చిట్ రిజిస్ట్రారర్ ఆఫీసు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా: 17-05-2024

ఎం/ఎస్. ఎస్ఎస్ఎస్ చిట్ ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మార్కాపురం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ లీగల్ ఆఫీసర్

శ్రీయుత డిస్ట్రిక్ చిట్ రిజిస్ట్రారర్ ఆఫీసు వారు, ఒంగోలు

డిస్పూట్ నెం: 85/2023

బిట్వీన్:

ఎస్ఎస్ఎస్ చిట్ ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మార్కాపురం బ్రాంచి రిప్రజెంటెడ్ బై ఇట్స్ లీగల్ ఆఫీసర్ ...పిటీషనర్

వర్సెస్

ఎ1) ఎస్.నరేంద్రరెడ్డి, తండ్రి: కొండారెడ్డి, వయసు: 35 సం॥, హిందూ, వ్యాపారం, డోర్ నెం: 12-65, మెయిన్ రోడ్డు, ఎంఆర్ఎఫ్ షోరూం, వెంగళరెడ్డి హాస్పటల్ దగ్గర, కంభం, ప్రకాశం జిల్లా. సెల్: 9966871476 ...రెస్పాండెంట్

పై నెంబరు డిస్పూట్ నెం: 85/2023లో రెస్పాండెంట్స్ అయిన మీరు శ్రీయుత డిస్ట్రిక్ చిట్ రిజిస్ట్రారర్ ఆఫీసు ద్వారా పంపిన నోటీసులు తీసుకోనందున డిస్ట్రిక్ చిట్ రిజిస్ట్రారర్ ఆఫీసు, ఒంగోలు వారు మీకు నోటీసు నిమిత్తం తేదీ: 17-05-2024న వాయిదా వేసి సదరు వాయిదాను ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయమని ఉత్తర్వులు ఇచ్చి ఉన్నరు.

కావున మీరు ఆ రోజు ఉదయం 10:30 గంటలకు పైన తెలిపిన ఆఫీసులో మీరు స్వయముగా గానీ లేదా న్యాయవాది ద్వారా హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేని యెడల పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీయుత డిస్ట్రిక్ చిట్ రిజిస్ట్రారర్ ఆఫీసు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా: 17-05-2024

ఎం/ఎస్. ఎస్ఎస్ఎస్ చిట్ ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మార్కాపురం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ లీగల్ ఆఫీసర్

రిజిష్టర్ దస్తావేజులు పోయినవి

మార్కాపురం మండలంలోని ఇడుపూరు ఇలాఖాలోని సర్వే నెంబరు 871/2 నకు సంబంధించి రిజిస్ట్రేషన్ దస్తావేజులు పోయినవి. దస్తావేజుల నెం: సిఎస్ 722196. మార్కాపురం వస్తుండగా దరిమడుగు సమీపంలో పోయినవి. ఎవరికైనా దొరికినయెడల తమకు అందజేయగలరు.

దర్శనం మేరీమాత
భర్త: పోలయ్య
సెల్: 9490228221

శ్రీయుత డిస్ట్రిక్ చిట్ రిజిస్ట్రారర్ ఆఫీసు వారు, ఒంగోలు

డిస్పూట్ నెం: 88/2023

బిట్వీన్:

ఎస్ఎస్ఎస్ చిట్ ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మార్కాపురం బ్రాంచి రిప్రజెంటెడ్ బై ఇట్స్ లీగల్ ఆఫీసర్ ...పిటీషనర్

వర్సెస్

ఎ1) ఎస్.నరేంద్రరెడ్డి, తండ్రి: కొండారెడ్డి, వయసు: 35 సం॥, హిందూ, వ్యాపారం, డోర్ నెం: 12-65, మెయిన్ రోడ్డు, ఎంఆర్ఎఫ్ షోరూం, వెంగళరెడ్డి హాస్పటల్ దగ్గర, కంభం, ప్రకాశం జిల్లా. సెల్: 9966871476.
ఎ3) గద్దం నాగేశ్వరరావు, తండ్రి: చిన్న సుబ్బయ్య, వయసు: 47 సం॥, హిందూ, టీచర్, ఎంపిపి స్కూల్, బొల్లుపల్లి గ్రామం, అర్ధవీడు మండలం, ప్రకాశం జిల్లా ...రెస్పాండెంట్స్

పై నెంబరు డిస్పూట్ నెం: 88/2023లో రెస్పాండెంట్స్ అయిన మీరు శ్రీయుత డిస్ట్రిక్ చిట్ రిజిస్ట్రారర్ ఆఫీసు ద్వారా పంపిన నోటీసులు తీసుకోనందున డిస్ట్రిక్ చిట్ రిజిస్ట్రారర్ ఆఫీసు, ఒంగోలు వారు మీకు నోటీసు నిమిత్తం తేదీ: 17-05-2024న వాయిదా వేసి సదరు వాయిదాను ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయమని ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు.

కావున మీరు ఆ రోజు ఉదయం 10:30 గంటలకు పైన తెలిపిన ఆఫీసులో మీరు స్వయముగా గానీ లేదా న్యాయవాది ద్వారా హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేని యెడల పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీయుత డిస్ట్రిక్ చిట్ రిజిస్ట్రారర్ ఆఫీసు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా: 17-05-2024

ఎం/ఎస్. ఎస్ఎస్ఎస్ చిట్ ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మార్కాపురం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ లీగల్ ఆఫీసర్

శ్రీయుత డిస్ట్రిక్ చిట్ రిజిస్ట్రారర్ ఆఫీసు వారు, ఒంగోలు

డిస్పూట్ నెం: 84/2023

ఎస్ఎస్ఎస్ చిట్ ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మార్కాపురం బ్రాంచి రిప్రజెంటెడ్ బై ఇట్స్ లీగల్ ఆఫీసర్ ...పిటీషనర్

వర్సెస్

ఎ1) సిహెచ్.వెంకటలక్ష్మమ్మ
ఎ3) శ్రీపతి రమేష్, తండ్రి: వెంకటేశ్వర్లు, వయసు: 33 సం॥, హిందూ, పోలీసు కానిస్టేబుల్, పెద్దారవీడు పోలీస్ స్టేషన్, దేవరాజుగట్టు (గ్రామం మరియు పోస్టు), పెద్దారవీడు మండలం, ప్రకాశం జిల్లా, సెల్ నెం: 9908324811.
ఎ4) సందిరెడ్డి రాజశేఖరరెడ్డి, తండ్రి: గంగిరెడ్డి, వయసు: 52 సం॥, హిందూ, ఎంప్లాయ్, రికార్డ్ అసిస్టెంట్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మేడపి (గ్రామం మరియు పోస్టు) త్రిపురాంతకం మండలం, ప్రకాశం జిల్లా-523326. సెల్ నెం:9177171190 ...రెస్పాండెంట్స్

పై నెంబరు డిస్పూట్ నెం: 84/2023లో రెస్పాండెంట్స్ అయిన మీరు శ్రీయుత డిస్ట్రిక్ చిట్ రిజిస్ట్రారర్ ఆఫీసు ద్వారా పంపిన నోటీసులు తీసుకోనందున డిస్ట్రిక్ చిట్ రిజిస్ట్రారర్ ఆఫీసు, ఒంగోలు వారు మీకు నోటీసు నిమిత్తం తేదీ: 17-05-2024న వాయిదా వేసి సదరు వాయిదాను ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయమని ఉత్తర్వులు ఇచ్చి ఉన్నరు.

కావున మీరు ఆ రోజు ఉదయం 10:30 గంటలకు పైన తెలిపిన ఆఫీసులో మీరు స్వయముగా గానీ లేదా న్యాయవాది ద్వారా హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేని యెడల పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీయుత డిస్ట్రిక్ చిట్ రిజిస్ట్రారర్ ఆఫీసు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా: 17-05-2024

ఎం/ఎస్. ఎస్ఎస్ఎస్ చిట్ ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మార్కాపురం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ లీగల్ ఆఫీసర్

ఆదరిస్తే .. అభివృద్ధి చేస్తా : గొట్టిపాటి

ప్రజాశక్తి-దర్శి

సార్వత్రిక ఎన్నికల్లో తను ఆదరిస్తే దర్శి నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసి చూపుతానని టిడిపి కూటమి దర్శి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. ముండ్లమూరు మండల పరిధిలోని పోలవరం, వేంపాడు, రావిపాడు, తమ్మలూరు, పూరిమెట్ల అగ్రహారం, మారెళ్ళ, నాయుడుపాలెం, మక్కినేనివారి పాలెంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి వృద్ధులకు నేరుగా పింఛన్లు అందజేకుండా, బ్యాంకు ఖాతాల్లో వేసి వాటి చుట్టూ తిప్పడం అన్యాయమని తెలిపారు.గత ఏప్రిల్ 1న సచివాలయ ఉద్యోగుల ద్వారా ఫించన్లు పంపిణీ చేయడంతో 30 మంది వృద్ధులు చనిపోయినట్లు తెలిపారు.ఇప్పుడు బ్యాంకు చుట్టూ తిరిగాల్సి రావడంతో వృద్ధులు అనేక ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో తనను ఆదరిస్తే దర్శి నియోజకవర్గాన్ని అభివద్ధి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యేగా తనను, టిడిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి శ్రీనివాసరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి దర్శి నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి పమిడి రమేష్, మండల అధ్యక్షుడు కూరపాటి శ్రీను, నాయకులు కొండలరావు, శ్రీనివాసరావు, రాఘవరెడ్డి, గోపాల్‌రెడ్డి, సుబ్బారెడ్డి, హనుమంతరావు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న గొట్టిపాటి లక్ష్మి, పమిడి రమేష్

దర్శిలో టిడిపి నాయకుల ప్రచారం..

దర్శిలో టిడిపి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి, ఆమె కడియాల లలిత సాగర్, మాజీ ఎమ్మెల్యే నారశెట్టి పాపారావు, నగర పంచాయతీ ఛైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, టిడిపి పట్టణ అధ్యక్షుడు యాదగిరి వాసు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కురిచేడు పట్టణంలో మతి చెందిన హుస్సేన్ కుటుంబానికి డాక్టర్ సునీల్ చేతుల మీదుగా రూ.10వేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పసుమర్తి సుధాకరరావు

కాంగ్రెస్‌తోనే జిల్లా అభివృద్ధి

ప్రజాశక్తి-కొండపి

ప్రకాశం జిల్లాను వెనకబడిన జిల్లాగా గుర్తించాలంటే కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పార్టీ కొండపి నియోజకవర్గ ఎమ్మెల్యే అబ్యర్తి పసుమర్తి సుధాకరరావు తెలిపారు. మండల పరిధిలోని పెరిదేపి గ్రామంలో కామ్రేడ్ ముప్పరాజు శేషయ్య విజ్ఞాన కేంద్రంలో సిపిఎం, సిపిఐ నాయకులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకరరావు మాట్లాడుతూ ప్రాజెక్టులను పూర్తి చేసి జిల్లాను అభివద్ధి చేయాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధరలు, రాష్ట్రానికి ప్రత్యేక హోదా , మహిళలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ ప్రసన్న రాజు, సిపిఎం నాయకులు కంకణాల ఆంజనేయులు, కెజి.మస్తాన్ , సిపిఐ నాయకుడు వీరారెడ్డి, పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-దర్శి

రాజకీయ పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు పాటించాలని దర్శి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి లోకేశ్వరరావు తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం రాజకీయ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఓ మాట్లాడుతూ ఎన్నికల నియమ నిబంధనలు ప్రకారం జాతీయ, రాష్ట్రీయ గుర్తింపు పొందిన పార్టీలకు చెందిన నలుగురు అభ్యర్థులు, రిజిస్ట్రేషన్ కాబడిన పార్టీలకు సంబంధించిన అభ్యర్థులు ఐదుగురు, ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు కలిపి మొత్తం 11 మంది ఎన్నికల బరిలో ఉన్నట్లు తెలిపారు. వారంతా ఖర్చుల వివరాలు ఎప్పటికప్పుడు ఎన్నికల సంఘానికి తెలపాలన్నారు. ఎలాంటి అక్రమాలకు పాల్పడిన చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థుల తరపున నాయకులు పాల్గొన్నారు.

పొగాకు బేళ్ల అమ్మకం

కొండపి : కొండపి వేలం కేంద్రానికి ధర్మవరం, కోయవారి పాలెం, వెంకటకృష్ణాపురం, ముక్కోడిపాలెం, తాటాకుల పాలెం గ్రామాలకు చెందిన రైతులు1,071 బేళ్లను అమ్మకానికి తెచ్చారు. అందులో 883 బేళ్లు అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 188 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ.295, అత్యల్ప రూ.210, సరాసరి ధర రూ.258.37 పైసలు పలికినట్లు వేలం నిర్వాహణాధికారి తెలిపారు.

పేదల సంక్షేమమే ధ్యేయం : మేరుగ

ప్రజాశక్తి-మద్దిపాడు

పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నట్లు వైసిపి సంతనూతలపాడు నియోజక వర్గ అభ్యర్థి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున తెలిపారు. మద్దిపాడు మండలం ఇనమనమెళ్ళూరు గ్రామంలోని ఎంపిసి నగర్‌లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రికి కాలనీవాసులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి నాగార్జున ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా సురేష్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు మండవ అప్పారావు, ఎంపిపి వాకా అరుణ కోటిరెడ్డి,వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి మేరుగ నాగార్జున

వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం

టిడిపి కనిగిరి నియోజక అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

వైసిపి పాలనలో గ్రామాల్లో అభివృద్ధి శూన్యమని టిడిపి కనిగిరి నియోజక అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని హాజీపురం, దొడ్డి చింతల, సీతారాంపురం,కూటగుళ్ల, ముప్పలపాడు గ్రామాలలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ హనుమంతునిపాడు మండలం అభివద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు. కనీస సౌకర్యాలు కూడా లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. టిడిపి కూటమి అధికారంలోకి వస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుందూరు తిరుపతిరెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జి గాయం తిరుపతిరెడ్డి, సర్పంచి సానికొమ్ము బ్రహ్మారెడ్డి,చీకటి వెంకటసుబ్బయ్య, గాయం రామిరెడ్డి, దోసపాటి బ్రహ్మంగౌడ్, మురహరి నరసయ్య, కత్తి కిషోర్, కుడాలి దశరథ, కూరాకు బాలనారాయణ, తాతపూడి బుజ్జి, ఉడుముల సుబ్బారెడ్డి,గంగిరెడ్డి రమేష్ రెడ్డి,సాని కొమ్ము వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి మేనిఫెస్టోతో అందిరికీ మేలు

కనిగిరి : టిడిపి మేనిఫెస్టోతో అన్ని వర్గాల ప్రజలకు మేలు కలుగు తుందని టిడిపి కనిగిరి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. స్థానిక అమరావతి గ్రౌండ్‌లో టిడిపి మేనిఫెస్టోపై ఉగ్ర నరసింహారెడ్డి మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన మేనిఫెస్టో ఆంధ్ర రాష్ట్రంలోని ప్రజలకు పండుగ వాతావరణాన్ని తీసుకువచ్చిందన్నారు. అన్ని వర్గాల వారికి ప్రయోజనం కలిగేలా మేనిఫెస్టో ఉండటం సంతోషకరమన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కలిగేలా మెగా డిఎస్‌సిపై తొలి సంతకం చేస్తానని, బీసీలకు రక్షణ చట్టం తెస్తామని, పెన్షను రూ.3వేల నుంచి 4 వేలకు పెంచడం, ఐదు సంవత్సరాల పాటు విద్యుత్ ఛార్జీలు పెంచేది లేదని ప్రకటించడం అభినందనీయమన్నారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర నాయకుడు రాచమల్ల శ్రీనివాసరెడ్డి, పట్టణ అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, నాయకులు షేక్ ఫిరోజ్, షేక్ అహ్మద్, పిచ్చల శ్రీనివాసరెడ్డి, తమ్మినేని వెంకటరెడ్డి, తమ్మినేని సురేంద్ర, అచ్చాల రవి, పాలూరి సత్యం, ఈదర రవికుమార్, జాన్సన్, ఏనుగు శ్రీను పాల్గొన్నారు.

కనిగిరిలో మాట్లాడుతున్న డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి

వివాహిత అదృశ్యం

ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన

ప్రజాశక్తి-పిసిపల్లి

ఓ వివాహిత అదృశ్యమైన ఘటన ఆలస్యంగా మంగళ వారం వెలుగు చూసింది. అందిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని వెంగళాపురం గ్రామానికి చెందిన నోశిన చెంచమ్మ అనే మహిళ ఏప్రిల్ 11 నుంచి కనిపించడం లేదు. ఆమె నోశిన నారాయణ చెంచమ్మ సోదరుడికి 11వ తేదీన ఫోన్ చేసి చెంచమ్మను పుట్టింటికి తీసుకెళ్లాలని చెప్పాడు. దీంతో చెంచమ్మ సోదరుడు తాను అందుబాటులో లేనని, తర్వాత తాను వచ్చి మాట్లాడతానని చెప్పాడు. అదే రోజు రాత్రి నుంచి చెంచమ్మ కనిపించడం లేదు. దీంతో పిసిపల్లి పోలీస్‌స్టేషన్‌లో చెంచమ్మ మామ నారాయణ ఫిర్యాదు చేశారు. చెంచమ్మ సోదరులు కూడా ఫిర్యాదు చేసేందుకు పోలీసుస్టేషన్‌కు వెళ్లారు. ఒకే ఘటనపై రెండు రెండు ఫిర్యాదు తీసుకోమని పోలీసులు చెప్పడంతో వారు తిరిగి వెళ్లిపోయారు. అప్పటి నుంచి ఇప్పటి వరకూ ఆమె ఆచూకీ లభ్యం కాలేదు. చెంచమ్మ భర్త శ్రీనివాసులు బేల్దారి పనులు ఎక్కువ రోజులు ఇతర ప్రాంతాల్లో ఉంటాడు. ఈ క్రమంలో ఏప్రిల్ 11న ఇంటికి వచ్చాడు.

అనుమానంగా ఉంది : గుర్రం బ్రహ్మయ్య

చెంచమ్మ కనిపించకపోవడం తమకు అనుమానంగా ఉందని ఆమె సోదరుడు గుర్రం బ్రహ్మయ్య తెలిపాడు. అదృశ్యమైన రోజే ఆమె మామ తనకు, తన సోదరులకు ఫోన్ చేసి చెంచమ్మను తీసుకెళ్లాలని చెప్పిట్లుగా ఆయన తెలిపారు. ఇన్ని రోజులుగా తమ సోదరి ఆచూకీ తెలియకపోవడంతో ఆమె బతికి ఉందో లేదోనని తమకు అనుమానంగా ఉందని తెలిపారు.

ఎన్నికల బరిలో 15 మంది

ప్రజాశక్తి-కొండపి

నామినేషన్ల ఉపసంహరణ అనంతరం కొండపి నియోజక వర్గంలో 15 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నట్లు రిటర్నింగ్ అధికారి కుమార్ తెలిపారు. వైసిపి తరపున ఆదిమూలపు సురేష్, టిడిపి తరపున డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, కాంగ్రెస్ పార్టీ తరపున పసుమర్తి సుధాకరరావు, బిఎస్‌పి తరపున రావినూత మత్రిక, వికెసి పార్టీ తరపున అంబటి కొండలరావు, లిబరేషన్ కాంగ్రెస్‌పార్టీ తరపున కనపర్తి శివరామ్, సమాజ్‌వాది పార్టీ తరపున కాశీరావు, బైభీమారావు భాతర్ పార్టీ తరపున కందిపాటి వెంకటకృష్ణారావు, నవరంగ్ కాంగ్రెస్‌పార్టీ తరపున చొప్పర శ్రీకాంత్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున మెండా బాలకోటయ్య, రాడికల్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున రావూరి లక్ష్మణరావు, స్వతంత్ర అభ్యర్థులుగా జముళ్లమూడి పోటయ్య, బొడ్డు శ్రీనివాసరావు, మామిడి మాల్యాద్రి, విఘ్నం సుజాత ఎన్నికల బరిలో ఉన్నట్లు ఆర్ఓ తెలిపారు.

ఓటు హక్కుపై అవగాహన

ప్రజాశక్తి-కొండపి

ఓటు విలువ గురించి అవగాహన కల్పించేందుకు కళాజాతర బృందం ప్రతి గ్రామంలో పర్యటించనున్నట్లు నోడల్ అధికారి టి.విక్టోరియారాణి తెలిపారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఆర్‌టిసి కూడలి వద్ద కళాజాతర బృందం పాటలు, నాటికల ద్వారా ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఓటు ప్రాముఖ్యత గురించి పాటల రూపంలో వివరించారు. ఈ కార్యక్రమంలో కళాజాతర బృందం, విఆర్ఓ సుశీల, అంగన్‌వాడీలు, ప్రజలు పాల్గొన్నారు.

పింఛన్ల కోసం ఆందోళన వద్దు

ప్రజాశకి-పెద్దదోర్నాల

పింఛను కోసం లబ్ధిదారులు సచియవాలయాల వద్దకు రావాల్సిన అవసరం లేదని ఎంపిడిఓ నాసర్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వం నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేస్తుందన్నారు. కలాంగులు, దీర్ఘకాలిక వ్యాధులతో మంచానికే పరిమితమైన వారు, వీల్ చైర్‌లో ఉన్న వారికి ఇంటి వద్దే పింఛన్లు అందజేస్తారని తెలిపారు. మిగతా వారికి వారి ఆధార్ కార్డు అనుసంధానమైన బ్యాంకు ఖాతాల్లో పింఛన్ జమ అవుతుందన్నారు. పింఛను కోసం ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.

అధికారంలోకి రాగానే వెలిగొండ పూర్తి..

మార్కాపురంను జిల్లా కేంద్రంగా చేస్తాం..: మాగుంట

ప్రజాశక్తి-గిద్దలూరు

రాష్ట్రంలో రానున్నది ఎన్డీఏ కూటమి ప్రభుత్వమేనని, అధికారంలోకి వచ్చిన వెంటనే పశ్చిమ ప్రకాశాన్ని అభివద్ధి చేసే కార్యక్రమంలో భాగంగా వెలిగొండ ప్రాజెక్టును పూర్తిచేసి తాగునీరు, సాగునీరు అందిస్తామని టిడిపి ఒంగోలు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసుల రెడ్డి తెలిపారు. ఎంపీ అభ్యర్థి మాగుంట, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి గిద్దలూరు నియోజకవర్గంలో సోమవారం అర్ధవీడు, కంభం, బేస్తవారిపేట మండలాలలో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం మంగళవారం ఉదయం గిద్దలూరు పట్టణంలోని విట్టా సుబ్బరత్నం కళ్యాణ మండపంలో రాచర్ల, కొమరోలు, గిద్దలూరు మండలం, మరియు గిద్దలూరు పట్టణ తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులతో విస్తతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాగుంట మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాగానే మార్కాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటిస్తామన్నారు. గిద్దలూరు పట్టణంలో రైల్వే గేట్ సమస్యను త్వరితగతిన పరిష్కారం చేస్తామన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ బెల్లంకొండ సాయిబాబు, కుప్పా రంగసాయి, జడ్పీటీసీ మధుసూధన్ యాదవ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాగుంట

టిడ్కో ఇళ్లు పూర్తిచేయకపోవడం దారుణం

టిడిపి అద్దంకి అభ్యర్థి గొట్టిపాటి

ప్రజాశక్తి-అద్దంకి

పేదవాడి సొంతింటి కల నెరవేర్చడం కోసం తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో శింగరకొండ వద్ద వెయ్యికి పైగా టిడ్కో ఇళ్ల నిర్మాణాలు 90 శాతం పనులు పూర్తి చేయడం జరిగిందని, వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మిగిలిన 10 శాతం పనులు పూర్తి చేయక పోవడం దారుణమని, పేదల పట్ల వైసిపి చిత్త శుద్ధి ఏపాటిదో లబ్దిదారులు అర్థం చేసుకోవా లని టిడిపి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. పట్టణంలోని 12వ వార్డులో టిడిపి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ మే 13న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి.. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా తేనేటి కృష్ణ ప్రసాద్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గొట్టిపాటి మాట్లాడుతూ వైసిపి నేతలు కొత్త పింఛన్లు మంజూరు చేయకపోగా టిడిపి సానుభూతిపరులు, మద్దతుదారుల నెపంతో దాదాపు 50 పింఛన్లను అకారణంగా తొలగించారని అన్నారు. పట్టణంలో డ్రైనేజీ పారిశుధ్య వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, టిడిపి అధికారంలోకి రాగానే పట్టణ ప్రణాళికలు రూపొందించి శాశ్వత పరిష్కారం చూపెడతామన్నారు. నాడు పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు దాదాపు 85 కోట్ల రూపాయలు మంజూరు చేయించడం జరిగిందన్నారు. వైసిపి ప్రభుత్వం ఐదేళ్లలో పనులు పూర్తిచేసి పట్టణ ప్రజలకు తాగునీరు అందించలేని అసమర్థ ప్రభుత్వంగా నిలిచిపోయిందన్నారు. పట్టణ ప్రజలు ఈ విషయాన్ని గమనించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో టిడిపి, బిజెపి, జనసేన నేతలు పాల్గొన్నారు.

ప్రచారంలో గొట్టిపాటి రవికుమార్

తెలుగుదేశంతోనే సుపరిపాలన

టిడిపి అభ్యర్థి అనగాని సత్యప్రసాద్

ప్రజాశక్తి-నగరం

మండల పరిధిలోని అల్లపర్రు పంచాయతీలోని కట్టవలో మంగళవారం తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచార కార్యక్రమం లో ఎమ్మెల్యే అనగానికి ప్రజలు పూలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రంలో సుపరిపలన సాధ్యమన్నారు. ప్రచారంలో రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, పార్టీ మండల అధ్యక్షులు చింతల సుబ్బారావు, మాజీ జడ్పిటిసి మేక వెంకట శివరామకృష్ణ పాల్గొన్నారు.

ప్రచారంలో అనగాని సత్యప్రసాద్

జగన్‌కు ఓటేస్తే.. చీకటి రోజులే..

ఎన్నికల శంఖారావంలో టిడిపి అభ్యర్థి ఏలూరి

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

ముఖ్యమంత్రి జగన్‌కు ఓటేస్తే...రాష్ట్రానికి చీకటి రోజులే వస్తాయని, రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసి జగన్ వికత ఆనందాన్ని పొందుతున్నాడని తెలుగుదేశం-జనసేన-బిజెపి కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. మంగళవారం అన్నంబోట్లవారి పాలెం, ఎడారిపల్లి, తిమ్మరాజుపాలెం, చెన్నుబొట్ల అగ్రహారం, బోడవాడ, పర్చూరులో విస్తత ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే ఏలూరికి ప్రజలు అడుగడుగున నీరాజనం పలికారు.

ప్రచారంలో టిడిపి అభ్యర్థి ఏలూరి

కక్షసాధింపు చర్యలతోనే రాష్ట్రానికి అధోగతి

పర్చూరు: మండలంలోని అన్నం బొట్లవారిపాలెంలో ఎన్నికల శంఖారావంలో భాగంగా టిడిపి అభ్యర్థి ఏలూరి సాంబశివరావు ఇంటింటి ప్రచారం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ కేవలం కక్ష సాధింపు చర్యల కారణంగానే రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశాడని ఆరోపించారు. లక్షల ఎకరాలకు సాగునీరు, తాగునీరు అందించే పట్టిసీమ, పోలవరం మర్చిపోయారని పేర్కొన్నారు. కేసుల మాఫీ కోసం పెట్టబడిన పార్టీ వైసిపి అని ఎద్దేవా చేశారు. ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు టిడిపిలోకి వలసలు వస్తున్నారని పేర్కొన్నారు.

పేదల సంక్షేమానికి జగన్ కృషి: బూచేపల్లి

ప్రజాశక్తి-దర్శి

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేదల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు వైసిపి దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి తెలిపారు. తాళ్లూరు మండలం లక్కవరం గ్రామంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, బూచేపల్లి నందినితో కలిసి ప్రచారం చేశారు.

గంగవరంలో ఎన్నికల ప్రచారం...

తాళ్లూరు మండలం తూర్పు గంగవరంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, బూచేపల్లి నందిని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి దర్శి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, వైసిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు, లక్కవరం గ్రామ నాయకుడు తూము సుబ్బారెడ్డి, లక్కవరం సర్పంచి నన్నం వరలక్ష్మి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, మాజీ ఎంపిపిలు పోశం మధుసూదన్‌రెడ్డి, గోల్లపాటి మోషే, నాయకులు వెంకట రామిరెడ్డి, యోగిరెడ్డి, కొండారెడ్డి పాల్గొన్నారు.

సిఎం జగన్‌కు స్వాగతం

టంగుటూరులో ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన సిఎం జగన్‌కు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి స్వాగతం పలికారు.

బూచేపల్లి వెంకాయమ్మను శివప్రసాద్‌రెడ్డిని ఆప్యాయంగా పలకరిస్తున్న సిఎం జగన్

వాలంటీర్లు రాజీనామా

కొనకనమిట్ల : మండల పరిధిలోని వివిధ గ్రామాలలో పనిచేస్తున్న వాలంటీర్లు స్వచ్ఛందంగా మంగళవారం రాజీనామా చేస్తున్నారు. మునగపాడు, వెలిగండ్ల, చేరేడ్డివారిపల్లి, గనివెనపాడు గ్రామాల్లో పని చేసే వాలంటీర్లు తమ రాజీనామా పత్రాలను మండల పరిషత్ కార్యాలయం సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛందంగానే రాజీనామా చేసినట్లు తెలిపారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-గిద్దలూరు

టిడిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి, టిడిపి గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో 7వ వార్డుకు చెందిన పలువురు మంగళవారం టిడిపిలో చేరారు. మాగుంట శ్రీనివాసులు రెడ్డి, అశోక్‌రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న విజయభాస్కరరావు

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండల కేంద్రమైన కొనకనమిట్లలో ఆల్ఫా గ్లోబల్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షుడు రెవ.డాక్టర్ ఎన్.విజయభాస్కర్‌రావు ఆర్థిక సాయంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయ భాస్కర్‌రావు మాట్లాడుతూ ప్రస్తుతం అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని తెలిపారు. తీవ్రమైన వడగాల్పులు, ఎండ వేడిమితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజల దాహార్తి తీర్చేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు చల్లని త్రాగు నీరు, మధ్యాహ్నం 12 గంటల నుంచి 1:00 గంట చల్లని మజ్జిగ ఉచితంగా సరఫరా చేయనున్నటుల్ల తెలిపారు. ఈ కారర్రమంలో ఎపిఎం గోపాలకష్ణ, డిఎంజి కె.నాగ భూషణం, సిసిలు ఎజ్రా, రామయ్య, వెంకటరెడ్డి, మండల మహిళా సమాఖ్య సభ్యులు, విఒఎలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఇబి స్టేషన్ సందర్శన

ప్రజాశక్తి-దర్శి

మద్యం ప్రభావం లేని ఎన్నికలే లక్ష్యంగా ఎస్ఇబి అధికారులు, సిబ్బంది పని చేయాలని ఆ శాఖ నోడల్ డిప్యూటీ కమిషనర్ కె.హేమంత్ నాగరాజు తెలిపారు. దర్శి ఎస్ఇబి స్టేషన్‌ను మంగళవారం సందర్శించారు. సిబ్బంది పని తీరును సమీక్షించారు. స్టేషన్ నమోదు చేసిన కేసుల వివరాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్ఇబి కమీషనర్ ఎం.రవిప్రకాష్, ఐపిఎస్ ఆదేశాల ప్రకారం తన పరిధిలోని ప్రకాశం, నెల్లూరు, గుంటూరు జిల్లాలలో ఇప్పటికే ఇఎస్ఇబిని పూర్తిస్థాయిలో అప్రమత్తం చేసినట్లు తెలిపారు. నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్, అనధికారిక మద్యం నిల్వల ప్రదేశాలను పసిగట్టి దాడులు నిర్వహించాలని దర్శి ఇఎస్ఇబి ఇన్‌స్పెక్టర్ సుందర రామయ్యను ఆదేశించారు. ఈ కార్యక్రమములో ఎస్ఐ కళ్యాణ చక్రవర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

2న దొనకొండలో సదస్సు

ప్రజాశక్తి-దర్శి

టిడిపి కూటమి దర్శి నియోజక వర్గ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మికి మద్దుతుగా ఈ నెల 2న దొనకొండలో ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎంఆర్‌పిఎస్ జిల్లా ఇన్‌ఛార్జి ఆనంద మాదిగ తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. టిడిపి కూటమి అభ్యర్థులకు మద్దతుగా దొనకొండలోని ఎన్‌టిఆర్ సర్కిల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకష్ణ మాదిగ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ మాదిగ, కిరణ్ కుమార్ మాదిగ, మార్క్ మాదిగ, అయ్యన్న మాదిగ, సుమన్ మాదిగ, ప్రభాకర్ మాదిగ పాల్గొన్నారు.

డిబిటి పద్ధతిపై పింఛన్లు : ఎంపిడిఒ

ప్రజాశక్తి-కొండపి

మండల పరిధిలోని 14 సచివాలయాల పరిధిలోని పింఛను దారులకు మే-2024కు సంబంధించిన పెన్షన్లను డిబిటి పద్దతిలో వారి ఖాతాల్లో జమ చేయనున్నట్లు ఎంపిడిఒ నాగమణి తెలిపారు. మండలంలో 6,15 మంది పింఛను దారులు ఉన్నట్లు తెలిపారు. అందులో 1,497 మందిని బ్యాంకు వెళ్లలేనివారు గుర్తించి వారికి సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటి వద్దనే పెన్షను అందజేయనున్నట్లు తెలిపారు. డిబిటి విధానంలో పెన్షను జమకాని వారికి మే 3న సచివాలయ సిబ్బంది ఇంటివద్దనే పింఛను పంపిణీ చేస్తారని తెలిపారు. పింఛన్ల కోసం ఎవరూ ఆందోళన పడాల్సిన పనిలేదని తెలిపారు.

వైసిపిలో లోకల్ - నాన్ లోకల్ వార్

- వైసిపి మండల అధ్యక్షుడు
- ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మధ్య వాగ్వాదం

ప్రజాశక్తి-శింగరాయకొండ

వైసిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తన సొంత టీంతో కొండేపి నియోజకవర్గంలో ఎన్నికల వ్యవహారాలు చూసు కుంటున్నారు. శింగరాయకొండ మండలంలో నలుగురు వ్యక్తుల ద్వారా పార్టీకి ఇబ్బందులు ఉన్నాయని ఆ టీము నివేదిక ఇచ్చింది. ఈ విషయంలో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వైసిపి మండల అధ్యక్షుడు, వైస్ ఎంపిపి సామంతుల రవికుమార్‌రెడ్డి మధ్య వార్ మొదలైంది. పార్టీ వ్యవహారాల విషయంలో శింగరాయకొండ మండలంలో ఎలా పార్టీని అభివద్ధి చేయాలో తమకు తెలుసునని మీరు, మీ టీం ఇచ్చిన నివేదిక తప్పని రవికుమార్ రెడ్డి తెలిపాడు. తాను లోకల్ అని ఇప్పటికీ అనేక ఎన్నికలు చేశానని, ఇక్కడ ఎన్నికల సమయంలో ఎలా చేయాలో తనకు తెలుసునని పేర్కొన్నారు. ఎక్కడ నుంచో వచ్చిన నా లోకలోళ్లతమపై పెత్తనాలు చేస్తా ఉంటే ఎన్నికల సమయంలో కుదరదని హెచ్చరించినట్లు తెలిపారు. ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో ముఖ్య నాయకులతో మాట్లాడుతున్నా సమయంలో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి, సామంతులు రవికుమార్‌రెడ్డి మధ్య తలెత్తిన లోకల్, నాన్ లోకల్ వార్‌పై పార్టీలో చర్చగా మారింది. అదే సమయంలో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కొన్ని లెక్కలు చెప్పాలని కోరడంతో రవికుమార్‌రెడ్డి, డబ్బులు కాగితాలను విసిరివేసి అక్కడ నుంచి వెళ్లి పోయినట్లు తెలిసింది. ఒకరిని, ఒకరు నాలోకల్, లోకల్ అంటూ ఎన్నికలు ఎలా చేయాలో తెలుసంటూ సవాల్, ప్రతి సవాల్ విసురుకున్నట్లు తెలిసింది. మండల పార్టీ అధ్యక్షుడు. పార్లమెంటు అభ్యర్థి మధ్య జరిగిన లోకల్, నాన్ లోకల్ వార్‌పై మండలంతో పాటు నియోజకవర్గంలో కూడా చర్చ నడుస్తోంది. సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో నాయకులు మధ్య వార్ నడటం చర్చగా మారింది.

కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి : పసుమర్తి

ప్రజాశక్తి- పొన్నలూరు

సంగమేశ్వర ప్రాజెక్టు సందర్శనకు వెళ్తున్న నాయకులు

కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సంగమేశ్వర ప్రాజెక్టు నిర్మాణం పూర్తవుతుందని కాంగ్రెస్ పార్టీ కొండపి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పసుమర్తి సుధాకరరావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మన్నం ప్రసన్న రాజు, సిపిఎం నియోజకవర్గ కార్యదర్శి కెజి.మస్తాన్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరారెడ్డి, కాంగ్రెస్‌పార్టీ పొన్నలూరు మండల అధ్యక్షుడు కష్ణ, కార్యదర్శి శ్రీవాసరావు ఎప్పటి నుంచో పెడింగ్‌లో ఉన్న సంగమేశ్వర ప్రాజెక్టును మంగళ వారం సందర్శించారు. ఈ సందర్భంగా సుధాకర రావు మాట్లాడుతూ సంగమేశ్వర ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే ఐదు వేల ఎకరాలకు సాగు నీరు, నాలుగు మండలాలకు తాగు నీరు అందించవచ్చుననే ఉద్దేశ్యంతో అప్పట్లో కాంగ్రెస్ పార్టీ జల యజ్ఞం కింద ఈ ప్రాజెక్టు పనులు మొదలు పెట్టారు. తర్వాత అధికారంలోకి వచ్చిన టిడిపి, వైసిపి ప్రభుత్వాలు ప్రాజెక్టు గురించి పట్టించుకోలేదని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే సంగమేశ్వరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు తాగు నీరు, సాగు నీరు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంసిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు,


వెంకటేశ్వరరెడ్డిని సత్కరిస్తున్న ఎంఇఒ శివాజీ

ఎంఇఒ వెంకటేశ్వరరెడ్డికి సన్మానం

ప్రజాశక్తి-చీమకుర్తి

చీమకుర్తి-1 ఎంఇఒ వెంకటేశ్వంరెడ్డి సేవలు అభినందనీయమని ఎంఇఒ-2 కె. శివాజీ తెలిపారు. ఉద్యోగ్య విరమణ చేసిన వెంకటేశ్వంరెడ్డికి ఎంఆర్‌సి తరుపున మంగళ వారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఇఒ శివాజీ మాట్లాడుతూ వెంకటేశ్వరరెడ్డి మండలంలో ఉపాధ్యాయులకు అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ ప్రసాదు, కంప్యూటర్ ఆపరేటర్ ప్రవీణ్, సిఆంపిలు జయరావు,బొడ్డు ఏడుకొండలు ,దాసరి మాలకొండయ్య, రామ సుబ్బయ్య, విక్టోరియా రాణి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆదరిస్తే.. అభివృద్ధి చేస్తాం : దద్దాల

ప్రజాశక్తి-కనిగిరి

ప్రచారం నిర్వహిస్తున్న దద్దాల సతీమణి మంజు భార్గవి

సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి కనిగిరి నియోజక ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్‌ను ఆదరిస్తే నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తామని ఆయన సతీమణి దద్దాల మంజు భార్గవి తెలిపారు. కనిగిరి మండలం నేలటూరి గొల్లపల్లి పంచాయతీలో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మంజు భార్గవి ఇంటింటికీ తిరిగి వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. సంక్షేమ పథకాల నగదును నేరుగా మహిళల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. మహిళలందరూ జగనన్నకు అండగా ఉండాలన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ , వైసిపి ఒంగోలు పార్లమెంట్ నియోజక వర్గ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో జడ్‌పిటిసి మడతల కస్తూరి రెడ్డి, ఎంపిపి దంతులూరి ప్రకాశం, సర్పంచి నారాయణరెడ్డి వైసిపి నాయకులు సిద్ధారెడ్డి ,శ్రీధర్ రెడ్డి, పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ఇండియా వేదిక'కు మద్దతు : సిపిఎం

ప్రజాశక్తి- కొత్తపట్నం

ఇండియా వేదిక అభ్యర్థులకు సిపిఎం సంపూర్ణ మద్దతు తెలుపుతున్నటుల సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి. కొండారెడ్డి తెలిపారు. స్థానిక కార్యాలయంలో సిపిఎం విస్తతస్థాయి సమావేశం పట్టపు ప్రకాశం అధ్యక్షతన మంగళవారం నిరహించారు. ఈ సందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో ఇండియా వేదిక బలం పెరగాలన్నారు. అందు కోసం బిజెపి కూటమిని ఓడించాలన్నారు. అందులో భాగంగానే ఒంగోలు పార్లమెంట్ ఇండియా కూటమి అభ్యర్థి ఈదా సుధాకర్,అసెంబ్లీ అభ్యర్థి తుర్కపల్లి నాగలక్ష్మికి సిపిఎం మండల కమిటీ సంపూర్ణ మద్దతును తెలియస్తున్నట్లు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి సభ్యులు, కార్యకర్త ఇండియా వేదిక అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సోమిరెడ్డి, మండల నాయకులు పట్టపు ప్రకాశం, బద్దిపూడి ఇజ్రాయిల్ ,అంకమ్మరావు, పట్టపు ప్రభాకర్ రావు ,శ్రీను, మెకానిక్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'జూపూడి' పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

జూపూడి ప్రభాకర్‌రావును సన్మానిస్తున్న నాయకులు

రాష్ట్ర ప్రభుత్వ న్యాయ సలహాదారులు, వైసిపి ఎస్‌సిసెల్ అధ్యక్షుడు జూపూడి ప్రభాకర్‌రావు జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. వైసిపి యువజన విభాగం రాష్ట్ర నాయకుడు శీలం రాము ఆధ్వర్యంలో భారీ కేక్‌ను జూపూడి ప్రభాకర్‌రావు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొడపాటి అరుణ, బొట్ల రామారావు, చింతల వెంకటేశ్వర్లు, సుదర్శి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ ఉగ్రను కలిసిన సోమరాజు

ప్రజాశక్తి -కనిగిరి

డాక్టర్ ఉగ్రతో బండారు సోమరాజు

రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు, టిడిపి నెల్లూరు పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బండారు సోమరాజు టిడిపి కనిగిరి నియోజక వర్గ అభ్యర్థి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని మంగళ వారం మర్యాద పూర్వకంగా కలిశారు. కనిగిరిలోని ఉగ్ర నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా బండారు సోమరాజు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో గెలిచిన వెంటనే బీసీలకు రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో బీసీ భవనం ఏర్పాటు చేయాలని కోరారు. డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ టిడిపి కూటమి అధికారంలో రావటం తథ్యమని, వచ్చిన వెంటనే బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తానని తెలిపారు. బీసీ భవనానికి స్థల సేకరణ చేసి నిర్మాణం వెంటనే చేపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం కనిగిరి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఈర్ల విజయరామరాజు, గౌరవ అధ్యక్షుడు పల్లా మాలకొండరావు, బ్రహ్మం గౌడ్,బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షుడు గడ్డి నరసింహులు, నాయకులు చింతలపూడి వాసుదేవరావు, బత్తుల సత్యనారాయణ, బత్తుల రత్తయ్య, ఎలవర్తి వెంకట్రావు, జాతీయ కళాకారుల సంఘం అధ్యక్షుడు కన్నీరు రమణయ్య, బీసీ సంఘం నాయకుడు ఎన్నముల శ్రీను పాల్గొన్నారు.

సమ్మె కాలంలో జీతాలు చెల్లించాలి

ప్రజాశక్తి - బాపట్ల

అంగన్‌వాడీల సమ్మె కాలంలో వేతనాలు ఇంతవరకు చెల్లించకపోవడం విచారకరమని అంగన్‌వాడీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేఖ ఎలిజిబెత్ అన్నారు. ఈ అంశంపై ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్‌కు మంగళవారం వినతిపత్రం అదజేశారు. జీతాల చెల్లింపుల్లో జరిగిన జాప్యాన్ని పిడి వివరించారని తెలిపారు. సిస్టంలో జీతాలు మంజూరైనట్లు చూపిస్తోందని అన్నారు. బ్యాంకుకు నిధులు జమైతేనే ఆయా ఖాతాలకు జీతాలు నగదు బదిలీ అవుతాయని అన్నారు. ఈ నెల వేతనంకు సంబంధించి బిల్లులు సిద్ధం చేసినట్లు తెలిపారని చెప్పారు. వివిధ సెంటర్ల నుండి సక్రమమైన బిల్లులు రాకపోవడంతోపాటు ట్రెజరీలో బిల్లులు చేసే సిబ్బంది శిక్షణకు వెళ్లడంతో జీతాలు చెల్లింపులో జాప్యం జరిగిందని చెప్పారన్నారు.

పిడికి వినతిపత్రం సమర్పిస్తున్న అంగన్‌వాడీలు

ఇకపై ఈ విధమైన లోటుపాట్లు జరగకుండా చర్యలు తీసుకొని ప్రతినెల జీతాల చెల్లింపు ప్రక్రియ సరిచేస్తామని పిడి తెలిపినట్లు రేఖ చెప్పారు. ఎన్నికల తర్వాత ఆయాల ఉద్యోగ ఉన్నతిపై పరిశీలిస్తామని చెప్పారన్నారు. జిల్లాలో అమర్తలూరు, బాపట్ల, పల్లపట్ల ప్రాజెక్టులో కొన్ని ప్రమోషన్లు కోర్టులో ఉన్నందున పరిశీలిస్తామన్నారు. మే 1నుండి 15వరకు అంగన్‌వాడీలు విధుల్లో ఉంటారని తెలిపారు. అంగన్‌వాడీలు ప్రభుత్వ ఉద్యోగులు కాదన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ఎన్నికల విధులకు ఎలా పంపుతారని రేఖ ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని 42 రోజులు పాటు సమ్మె చేసినట్లు తెలిపారు. ఇప్పుడు ఎన్నికల విధులకు పంపుతున్నారంటే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తారని ప్రశ్నించారు. దీనిపై ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు యూనీస్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మజుందార్ పాల్గొన్నారు.

కూలింగ్ వాటర్ సమకూర్చిన రోటరీ ప్రతినిధులు

తిరునాళ్లలో కూలింగ్ వాటర్ పంపిణీ

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని నూతలపాడులో జరుగుతున్న పోలేరమ్మ అమ్మవారి తిరునాళ్లను పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కూలింగ్ వాటర్ పంపిణీ చేస్తున్నట్లు క్లబ్ అధ్యక్షుడు నాగభైరు శ్రీనివాసరావు అమ్మవారి దేవాలయ ప్రాంగణం సమీపంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భక్తులందరూ ఈ చలివేంద్రంను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలిపారు. రోటరీ సిబ్బంది పర్యవేక్షణలో రేపు ఉదయం వరకు కొనసాగిస్తామని సపోర్ట్ అధ్యక్షుడు తేళ రమేష్ చంద్ర తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి ప%శీ%బి సదానందరెడ్డి, దండా శ్రీనివాసరావు, కోమటి ఆంజనేయులు, పాబోలు వెంకన్న, పోలిశెట్టి చంద్ర శేఖర్ రావు భక్తులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న లక్ష్మణరెడ్డి

మంచి నాయకులను ఎన్నుకోండి

ప్రజాశక్తి - బాపట్ల

ఐదేళ్లకొకసారి వచ్చే ఎన్నికల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపే నీతివంతమైన అభ్యర్థులను గెలిపించుకోవాలని సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంయుక్త కార్యదర్శి వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పట్టం కట్టండి అనే అంశంపై పట్టణంలోనిఓ ప్రైవేటు అతిథి గృహంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలను కులాల వారీగా విభజించి కుల, మత ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టి ఎన్నికల్లో గెలవాలని రాజకీయ పార్టీలు భావించడం మంచిది కాదన్నారు. డబ్బులు, మద్యం లాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ రాష్ట్ర వ్యాప్తంగా 13ఉమ్మడి జిల్లాల్లో ఎన్నికల నిఘా పరిశీలకులుగా సీనియర్ రిటైర్డ్ అధికారులను నియమించిందని అన్నారు. ఎన్నికల్లో అక్రమాలను అరికట్టడానికి వారికి ఫిర్యాదులు చేయాలని సూచించారు. మే 1, 2 తేదీల్లో పింఛన్ దారులకు ఇళ్ల వద్దనే పింఛన్ అందించాలని కోరారు. కోట వెంకటేశ్వరరెడ్డి, జివి బ్రహ్మం, హేతువాద సంఘం నాయకులు కరణం రవీంద్రబాబు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి నక్క ఆనంద్ బాబు

టిడిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని తిప్పలకట్ట గ్రామంలో టిడిపి వేమూరు ఎంఎల్ఎ అభ్యర్థి నక్క ఆనందబాబు ఎన్నికల ప్రచారం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తిప్పలకట్ట గ్రామంలో వైసీపీ నుండి టిడిపిలోకి చేరిన 60కుటుంబాల వారికి మాజీ మంత్రి నక్కా ఆనందబాబు టిడిపి కండువా కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో గుంటూరు జడ్పి ఛైర్మన్, టిడిపి నాయకురాలు క్రిస్టినా, కత్తెర సురేష్, వేమూరు జనసేన ఇన్‌ఛార్జి ఊస రాజేష్ పాల్గొన్నారు.

నేడు మండల పరిషత్ సమావేశం

ప్రజాశక్తి - పంగులూరు

స్థానిక మండల పరిషత్ సమావేశ హాలులో ఈనెల 1న సర్వ సభ్య సమావేశం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని ఎంపీడీఓ మ్యాత్యూ బాబు తెలిపారు. సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసి, ఇతర ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

కాంగ్రెస్‌తోనే ప్రత్యేక హోదా

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్

కాంగ్రెస్ అంటే ప్రజల్లో ఒక నమ్మకం ఉందని, ఆ నమ్మకాన్ని ఎన్నటికీ వమ్ము చేసుకోమని కాంగ్రెస్ ఒంగోలు ఎంపి అభ్యర్థి ఈదా సుధాకరరెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ మార్కాపురం నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థి సయ్యద్ జావిద్ అన్వర్‌తో కలిసి పట్టణంలో మంగళవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. రాష్ట్రానికి హోదా రావాలి అంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. రాష్ట్రం విడిపోయి పదేళ్ల గడుస్తున్న నేటికీ విభజన హామీలు అమలు కాకపోవడం పాలకుల అసమర్థతకు నిలువెత్తు నిదర్శనం అన్నారు. 2014లో బిజెపితో పొత్తు పెట్టుకున్న చంద్రబాబు విడాకులు తీసుకున్నారని అన్నారు. ఇప్పుడు మళ్లీ పొత్తు పెట్టుకున్నారని గుర్తు చేశారు. జగన్‌ను నిర్మలా సీతారామన్ మోడీకి దత్తపుత్రుడు అన్నారని గుర్తు చేశారు. ఒకరిది బహిరంగ పొత్తు కాగా మరొకరిది రహస్య పొత్తని ఆరోపించారు. బాబు, జగన్‌లకు ఓటేస్తే బీజేపీకే ఓటు వేసినట్లని అర్థం అయ్యేలా చెప్పాలని కోరారు. బీజేపీ అంటే బాబు, జగన్, పవన్ అని చెప్పారు. ప్రత్యేక హోదా 10 ఏళ్లు కావాలని బాబు మోసం చేశాడని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజీనామాలు చేద్దామని చెప్పిన జగన్ ప్రజలను మోసం చేశాడని ఆరోపించారు.

మాట్లాడుతున్న ఒంగోలు ఎంపి అభ్యర్థి ఈదా సుధాకరరెడ్డి

హోదా వచ్చి ఉంటే రాష్ట్రం అభివృద్ధి జరిగి ఉండేదని అన్నారు. వేల సంఖ్యలో పరిశ్రమలు వచ్చేవన్నారు. రాష్ట్ర ప్రజల గౌరవాన్ని జగన్ తాకట్టు పెట్టారని అన్నారు. హోదా ఇచ్చేది కాంగ్రెస్ మాత్రమే అని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ప్రజలందరూ దీవించి ఎంఎల్ఎగా అన్వర్‌ను, ఎంపీగా తనను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు దగ్గుపాటి సోమయ్య, గుమ్మ బాలనాగయ్య, డికెఎం రఫీ, నాగరాజు, జవ్వాజి రాజు, సిపిఐ నాయకులు షేక్ ఖాసిం, పెద్దన్న, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు వేసపోగు సుదర్శన్ పాల్గొన్నారు.

ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

ఎస్పీ వకుల్ జిందాల్

ప్రజాశక్తి - పర్చూరు

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. 10వేల మంది అనుమానిత రౌడీ షీటర్లపై ఇప్పటికే బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. స్థానిక బిఎఆర్ జూనియర్ కళాశాల్లో ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను మంగళవారం పరిశీలించారు. ఇందిరా కాలనీలోని పోలింగ్ కేంద్రంతో పాటు అన్నంబొట్లవారిపాలెం చెక్ పోస్టుని కూడ ఆయన పరిశీలించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లాలో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి పటిష్ట బందోబస్తుని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఎక్కువ అలజడులు

స్ట్రాంగ్ రూం పరిశీలించిన ఎస్‌పి వకుల్‌జిందాల్

జరిగే ప్రాంతాల్లో బిఎస్ఎఫ్ దళాలతో ప్రత్యేక నిఘా పెట్టినట్లు చెప్పారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు అందరూ సహకరించాలని కోరారు. బాపట్ల డిఎస్పీ మురళీ కృష్ణ, పర్చూరు సిఐ సీతారామయ్య, ఎస్ఐ రమేష్ సిబ్బంది ఉన్నారు.

మంటలు అదుపు చేస్తున్న స్థానికులు

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం

ప్రజాశక్తి - పొదిలి

స్థానిక విశ్వనాథపురం ఆర్టీసీ కాంప్లెక్స్‌లోని బొమ్మరిల్లు బేకరీ పక్కన గల ఎలక్ట్రికల్ షాపులో అగ్ని ప్రమాదం మంగళవారం జరిగింది. మధ్యాహ్నం సుమారు రెండు గంటల ప్రాంతంలో దుకాణంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్నిప్రమాదం జరగడంతో స్థానికులు ఒక్కసారిగా ఆందోళన చెందారు. మంటలు అంతకంతకు పెరిగి పక్కనే ఉన్న ఆర్టీసీ ప్రైవేట్ ఆన్లైన్ బుకింగ్ సెంటర్‌కు వ్యాపించాయి. అక్కడ ఉన్న కంప్యూటర్లు, సామాగ్రి, నగదు అగ్నిప్రమాదంలో కాలిపోయాయి. ప్రమాదాన్ని గుర్తించిన సమీపంలోని హోంగార్డు సింగారెడ్డి రంగారెడ్డి, స్థానికులు గూడూరి వినోద్, వీరిశెట్టి సురేష్ సాహసంతో మంటలను ఆర్పే ప్రయత్నాలు చేశారు. బకెట్లతో నీటిని చల్లి మంటలు అదుపులోకి తెచ్చారు. స్వల్ప ఆస్తి నష్టంతో అదుపులోకి వచ్చిన ఈ మంటలు మరింత వ్యాపించి ఉంటే సుమారు రూ.కోటి మేర ఆస్తి నష్టం జరిగేదని దుకాణాల యజమానులు ఆవేదన వ్యక్తం చేశారు.

స్వేచ్ఛగా ఓటు హక్కును ఉపయోగించుకోండి

ప్రజాశక్తి - పంగులూరు

ఎన్నికల్లో ఓటు హక్కును ప్రతి ఒక్కరూ ధైర్యంగా, స్వేచ్ఛగా ఉపయోగించుకోవాలని తహశీల్దారు కృష్ణ ప్రసాద్ కోరారు. ఓటు అనేది ప్రతి ఒక్కరికి రాజ్యాంగం కల్పించిన హక్కు అన్నారు. స్థానిక దళిత కాలనీలో ఎన్నికల అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు ఎంతో ప్రాధాన్యత కలిగినవని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే నాయకులను ఎన్నుకుంటే ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. డబ్బు, మద్యం ఇతర వాటికి లొంగకుండా స్వచ్ఛందంగా ఓటు వేయాలన్నారు. ఓటర్లను ఎవరైనా బలవంతం పెడితే నేరమని

ఎన్నికల గురించి మాట్లాడుతున్న తాశీల్దార్ కృష్ణప్రసాద్

అన్నారు. కార్యక్రమంలో ఇన్చార్జి ఆర్ఐ బాబయ్య, విఆర్ఓలు సుమతి, చింపారావు పాల్గొన్నారు.

వాలంటీరుకు నివాళి అర్పిస్తున్న ఎంపి నందిగం సురేష్

వాలంటీర్ కిరణ్‌కు నివాళి

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని పెద్దజాగర్లమూడి గ్రామంలో వాలంటీరుగా పనిచేస్తున్న పూసులూరి కిరణ్ అకస్మాత్తుగా మరణించారు. విషయం తెలుసుకున్న బాపట్ల ఎంపి నందిగం సురేష్ గ్రామానికి వచ్చారు. కిరణ్ మృతదేహానికి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అతని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు.

మేడే శుభాకాంక్షలు
1st MAY LABOR DAY
పర్చూరు నియోజకవర్గంలో
ఉన్న కార్మిక సోదరులకు,
వ్యవసాయ అనుబంధ వృత్తిదారులకు
ప్రపంచ కార్మిక దినోత్సవ
శుభాకాంక్షలు
పంబి కిషోర్ రెడ్డి, అడ్వకేట్
B.Tech .M.B.A L.L.M (Criminal Law)
MPTC పోతుకట్ల , పర్చూరు మండలం, బాపట్ల జిల్లా
Cell : 9866454970

మే డే శుభాకాంక్షలు
శ్రామిక కార్మిక కర్షక
పీడిత జనావళికి
ప్రపంచ కార్మిక దినోత్సవం
మేడే సందర్భంగా
ఇవే మా శుభాకాంక్షలు.
వి.శ్రీనివాసరావు
కమిషనర్,
గిద్దలూరు నగర పంచాయతీ
నగర పంచాయతీ సిబ్బంది.
గిద్దలూరు

MAY DAY
మే డే శుభాకాంక్షలు
2023-24 విద్యాసంవత్సరం పదవ తరగతిలో
మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు
2024- 25 విద్యా సంవత్సరం విద్యార్థులందరికీ స్వాగతాంజలు..
కలిసి శ్రమిద్దాం - మంచి ఫలితాలు సాధిద్దాం.
విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ,
ఉపాధ్యాయేతర సిబ్బందికి, మధ్యాహ్న నిర్వాహకులు సిబ్బందికి,
పాఠశాలల పారిశుద్ధ్య కార్మికులకు, కార్మిక కర్షక శ్రామికులకు
ఇవే మా మేడే శుభాకాంక్షలు.....
అల్లూరి కోటేశ్వరరావు,
MA, Med.
ఎం.ఈ.ఓ-1, రాచర్ల (మం)
వారణాసి గిరిధర శర్మ
M.Sc , Med.
ఎం.ఈ.ఓ-2, రాచర్ల (మం)

మేడే శుభాకాంక్షలతో
MAY DAY
సామాజిక న్యాయం కోసం..
సమాజ పురోభివృద్ధి కోసం...
సమకాలీన సమస్యల పరిష్కారం కోసం ..
శ్రమిస్తున్న ఉద్యోగులకు, కార్మికులకు, కర్షకులకు
ఒంగోలు నియోజకవర్గ ప్రజలకు
మేడే శుభాకాంక్షలతో ...
దాసరి సతీష్
కాంగ్రెస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి
ఒంగోలు
తురకపల్లి నాగలక్ష్మీ
కాంగ్రెస్ పార్టీ శాసనసభ నియోజకవర్గ అభ్యర్థి
ఒంగోలు

మేడే శుభాకాంక్షలు.
LABOR DAY INTERNATIONAL
అంతర్జాతీయ కార్మిక దినోత్సవ
మే డే సందర్భంగా కార్మిక
సోదరులకు మేడే శుభాకాంక్షలు
లెక్కల మణికంఠ రెడ్డి
వైసిపి నాయకులు
మురుగుమ్మి, పీసీ పల్లి మండలం
ప్రకాశం జిల్లా.

MAY DAY
మేడే
శుభాకాంక్షలు
సమ సమాజ నిర్మాణమే లక్ష్యంగా
సకల జనుల సౌభాగ్యమే గమ్యంగా
సమాజ అభివృద్ధికి నిరంతరం
శ్రమిస్తున్న ఉద్యోగులు,
కార్మికులు, కర్షకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు
అంతర్జాతీయ కార్మిక దినోత్సవ
సందర్భంగా శుభాకాంక్షలు
మేనేజింగ్ పార్టనర్ :
లింగా రామకృష్ణారెడ్డి
రాజరాజేశ్వరి రాక్స్
గ్రోత్‌సెంటర్, గుండ్లాపల్లి, మద్దిపాడు(మం)
ప్రకాశం జిల్లా

మేడే
శుభాకాంక్షలు
అంతర్జాతీయ కార్మిక దినోత్సవం
మేడే సందర్భంగా శ్రమజీవులైన కార్మికులకు,
రైతు,వ్యవసాయ అనుబంధ రంగాల శ్రామికులకు,
ఉద్యోగ, ఉపాధ్యాయ మిత్రులకు మేడే శుభాకాంక్షలు
తెలియజేస్తూ .
ది మార్కాపురం స్లేట్ స్టోన్స్ మాన్యుఫ్యాక్చరర్స్
అండ్ ఎక్స్‌పోర్ట్స్ అసోసియేషన్
మార్కాపురం, ప్రకాశం జిల్లా.

కార్మికులందరికీ మేడే
శుభాకాంక్షలతో

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం
మేడే సందర్భంగా కార్మిక సోదరులకి
మేడే శుభాకాంక్షలు

కొల్లూరు
ఇటుక బట్టీల
యాజమానులు
కొల్లూరు మండలం, బాపట్ల జిల్లా

ప్రజాశక్తి
ప్రపంచ కార్మిక దినోత్సవం
మేడే
ప్రత్యేక అనుబంధం

బాపట్ల జిల్లా | 12 పేజీలు | బుధవారం 1 మే 2024 | Advt feature

అరుణ పతాకకు జేజేలు

మేడే....ఓ మహత్తర పోరాటం పురుడుపోసుకున్న రోజు. ఎనిమిది గంటల పనిదినం కోసం కార్మికులు రక్తం చిందించిన రోజు. అంతేకాదు ఓ అరుణతారను శ్రామికులకు, కష్టజీవులకు అందించిన రోజు. 18వ శతాబ్దంలోనే యంత్రాలను ప్రవేశపెట్టడం ద్వారా పారిశ్రామికీకరణను ప్రారంభించిన పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలు....శ్రామిక ప్రజల శ్రమశక్తిని నిలువెల్లా దోచుకున్నారు. ఇందుకోసం శ్రామికులకు అమానుష శిక్షలు వేయడం.. చివరకు కొట్టి చంపడం వంటి క్రూరాతి క్రూరమైన చర్యలకు తెగబడ్డారు. ఈ నేపథ్యంలో 1886 మేలో అమెరికా దేశం చికాగో నగరంలోని హే మార్కెట్లో సమ్మె చేస్తున్న నలుగురు కార్మిక నేతలను పెట్టుబడిదారులు కాల్చి చంపారు. మే 4న మరో నలుగురు కార్మికులను కోర్టులో విచారించి 1887 నవంబర్ 11న నిర్ధాక్షిణ్యంగా ఉరివేసి చంపారు. దీంతో కార్మిక లోకం ఉవ్వెత్తున ఎగసింది. శ్రమజీవుల స్వేచ్ఛా సంకేతమైన అరుణ పతాకం రెపరెపలాడింది. అదే నేటికీ దోపిడీకి గురువుతున్న శ్రామికులకు, కార్మికులకూ వెలుగు దిక్సూచిగా ఉంది. అలాగే కార్మిక చైతన్యానికి ప్రతీకగా నిలిచిన మే డే రోజునే (1913 మే 1న) దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, భారత దేశ కార్మికవర్గ పార్టీ అగ్రనేత, పేదల పెన్నిధి, మహోన్నత నేత పుచ్చలపల్లి సుందరయ్య జన్మించారు. ఆ మహానేత జయంతినీ శ్రామికులు, కార్మికులు...యావత్ ప్రజానీకం జరుపుకుంటూ స్ఫూర్తి పొందుతున్నారు. ఈ నేపథ్యంలోనే మే డే దీక్షా దినానికి ఎంతో ప్రత్యేకత ఉంది.

MAY DAY

INTERNATIONAL
DELHI PUBLIC SCHOOL

AREPALLI ROAD, PONNAPALLI (V), CHERUKUPALLI (MD)BAPATLA DIST, AP - 522259

CONTACT NO: 08648 - 293020, 7799797931, 7799797932

SPECIAL FEATURES

- Play way teaching - Learning for Kindergarten
- Multi-sports play ground { Lawn tennis, Basket ball, Volley ball,Cricket, Badminton, Skating, Mini golf }
- 200 meter running track
- Horse riding, Swimming pool, Instrumental Music & Theatrics
- GPS controlled Hi-tech AC School Busses
- 24/7 Security with CC Camera monitoring
- Indoor stadium

CONTACT NO: 08648 - 293020, 7799797931, 7799797932

కార్మిక వర్గంపై దాడులను

ప్రతిఘటించడమే..

ప్రపంచీకరణ - సరళీకరణ - ప్రైవేటీకరణ విధానాలు ప్రారంభమైన గత మూడు దశాబ్దాల్లో కార్మికవర్గంపై దాడులు తీవ్రతరమయ్యాయి. కార్మికులకు హక్కులు కల్పించే చట్టాలను ప్రభుత్వాలు రద్దు చేస్తూ పెట్టుబడిదారుల, పారిశ్రామికవేత్తల కొమ్ముగాస్తున్నాయి. ఆనాడు పని గంటలు తగ్గించాలని, 8 గంటల పని విధానం ఉండాలని చేసిన వీరోచితమైన పోరాటాలే మేడేగా మారాయి. ఈనాడు ఐటి రంగంసహా అనేక రంగాల్లో 12 నుండి 16 గంటలు పని చేయడం, ఆరోగ్యాన్ని, కుటుంబ జీవితాన్ని ఉద్యోగులు, కార్మికులు కోల్పోవడం చూస్తున్నాం. అంతర్జాతీయంగా, జాతీయంగా కూడా కార్మిక, ఉద్యోగవర్గాలపైన, ప్రజల ఐక్యతపైనా దాడులు పెరుగుతున్న నేపథ్యంలో వాటిని ప్రతిఘటించడమే నేడు కార్మికవర్గం ముందున్న మేడే కర్తవ్యం.

కార్మికవర్గం ముందున్న మేడే కర్తవ్యం..

అంతర్జాతీయంగా ప్రపంచీకరణ విధానాలు ప్రారంభమైన తొలిదశలో సామ్రాజ్య వాదం, పెట్టుబడిదారీ విధానమే అజేయమని, వాటికి ఎదురులేదని సిద్ధాంతీకరించారు. 2008లో వచ్చిన ప్రపంచ ఆర్థిక సంక్షోభం తర్వాత సామ్రాజ్యవాద ఆర్థికవ్యవస్థ డొల్ల తనం బయటపడింది. ఈ రోజు సామ్రాజ్యవాదులు అమెరికా నాయకత్వంలో ఉద్రిక్తతలను, యుద్ధాలను సృష్టిస్తున్నారు. తమ వ్యాపార, వాణిజ్య సామ్రాజ్యాలను వర్ధమాన దేశాల్లో విస్తరించడానికి రకరకాల ఎత్తుగడలు వేస్తున్నారు. రష్యా - ఉక్రెయిన్ యుద్ధం సామ్రాజ్యవాద ఎత్తుగడల్లో భాగమే. ఉక్రెయిన్‌ను 'నాటో' కూటమిలో చేర్చుకుని, నాటోను విస్తరించి తన ఆధిపత్యాన్ని చాటుకోవడానికి అమెరికా చేసిన ప్రయత్నమే ప్రస్తుత పరిస్థితికి కారణం. ఇటువంటి యుద్ధాలు, ఉద్రిక్తతలు సృష్టించడం ద్వారా అమెరికా తన ఆయుధాలను అమ్ముకోగలుగుతుంది. ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యవాద విధానాలకు, ప్రపంచీకరణ విధానాలకు వ్యతిరేకంగా పెద్దఎత్తున ఉద్యమాలు, పోరాటాలు జరుగుతున్నాయి. లాటిన్ ఆమెరికాలోని అనేక దేశాల్లో వామపక్ష శక్తులు విజయం సాధిస్తున్నాయి. ఇటీవల చిలీ అధ్యక్ష ఎన్నికల్లో వామపక్ష అభ్యర్థి విజయం సాధించడం గొప్ప ముందడుగు. శ్రీలంక వంటి దేశాలు ఆర్థికంగా దివాళా తీయడానికి ఆ ప్రభుత్వాలు అనుసరించిన 'అంతర్జాతీయ ద్రవ్యనిధి' విధానాలే కారణం. ఈ క్రమంలో ప్రపంచీకరణ విధానాలకు పెరుగుతున్న ప్రతిఘటన ఉద్యమాలను ముందుకు తీసుకెళ్లాలి.

భారతదేశం - ప్రైవేటీకరణ, మతతత్వ విధానాలు

భారతదేశంలో నరేంద్రమోడీ ప్రభుత్వం సరళీకరణ - ప్రైవేటీకరణ - ప్రపంచీకరణ విధానాల అమలును వేగవంతం చేయడంతోపాటు ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీయడానికి మతతత్వాన్ని బహిరంగంగా ప్రోత్సహిస్తోంది. ప్రైవేటీకరణలో భాగంగా 'మానిటైజేషన్' విధానాలు అమలు చేస్తామని దేశ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టంగా ప్రకటించారు. లాభాలతో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలు సహా అన్నింటినీ ప్రైవేటీకరిస్తామని ప్రకటించారు. దీనిలో భాగమే 'విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు' నినాదంతో పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరించడం. దీనికి వ్యతిరేకంగా విశాఖ నగరంలో దీర్ఘకాలికంగా ఉద్యమం జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్‌లోని మిగిలిన జిల్లాల ప్రజలు, కార్మికులు కూడా ఉక్కు కర్మాగారాన్ని రక్షించుకునే ఉద్యమంలో భాగస్వాములు కావాలి. దేశ ఆర్థిక వ్యవస్థకు కొండంత అండగా ఉన్న ఎల్ఐసి (జీవిత బీమా సంస్థ)ని ప్రైవేటీకరించడానికి ప్రయత్నాలు ప్రారంభించింది. కార్మికుల హక్కులు కాలరాయడానికి నాలుగు లేబర్ కోడ్‌ల చట్టాలను రూపొందించింది. వీటన్నింటినీ నిలువరించాలంటే కేంద్ర ప్రభుత్వ విధానాలను కార్మికులు, ఉద్యోగులు ఐకమత్యంగా ప్రతిఘటించాలి.

నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలను మతపరంగా చీలదీసే ప్రయత్నాలు ప్రారంభించింది. పౌరసత్వ సవరణ చట్టం, జమ్ము-కాశ్మీర్‌కు స్వయంప్రతిపత్తిని కల్పించే 370 నిబంధనను రద్దు చేయడం, మైనార్టీలపై మతపరమైన దాడులు దీనిలో భాగమే. ఇప్పుడు దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో ముఖ్యంగా బిజెపి అధికారంలో ఉన్న కర్నాటక, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లో మతపరమైన ప్రదర్శనలు నిర్వహిస్తూ, మైనార్టీలపై దాడులు చేస్తున్నారు. ప్రజల మధ్య మతపరమైన సామరస్యాన్ని దెబ్బతీయడం ద్వారా కార్మికోద్యమాన్ని, కార్మికవర్గ ఐక్యతను దెబ్బతీయడం కూడా పాలకవర్గాల లక్ష్యంగా ఉంటోంది. దేశంలో మత సామరస్యాన్ని, రాజ్యాంగ లక్ష్యాలను కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మికవర్గంపై ఉంది.

నష్టాల బాటలో ఇటుక రాయి పరిశ్రమ

ప్రజాశక్తి-కొల్లూరు

కొల్లూరు మండలంలోని ఇటుక రాయి పరిశ్రమ చాలా ప్రాముఖ్యమైనది. చుట్టుపక్కల గ్రామాలకు జీవనాధార మైంది. కొల్లూరు ఇటుకరాయికి మంచి డిమాండ్ ఉంటుంది. ఈ రాయి గుంటూరు, విజయవాడ, ప్రకాశం జిల్లాలకు ఎక్కువగా వెళుతూ ఉంటుంది. కొల్లూరులోని ఇటుకరాయి పరిశ్రమ వల్ల చుట్టుపక్కల గ్రామాలే కాకుండా అనేక జిల్లాల నుండి ఒరిస్సా రాష్ట్రం నుండి వలస కూలీలు పరిశ్రమంలో పనిచేయడానికి వస్తూ ఉంటారు. ఈ పరిశ్రమలో నవంబర్ నుండి మే వరకు వలస కూలీలు పనులు చేసుకొని జీవనం సాగిస్తూ కొంత డబ్బు కూడబెట్టుకుని తన సొంత జిల్లాలకి తిరిగి వెళుతూ ఉంటారు. ఇలాంటి ఇటుకరాయి పరిశ్రమ గత రెండు సంవత్సరాల నుంచి నష్టాలబాటలో నడుస్తుందని ఇటుక రాయి యజమానులు చెబుతున్నారు దీనికి ప్రధాన కారణం 'రా' మెటీరియల్. అంటే బొగ్గు, ఊక రేట్లు విపరీతంగా పెరగడం.. దానికనుగుణంగా ఇటుక రాయి రేటు పెరగకపోవడం వలన నష్టాలు చవిచూడాల్సి వస్తుందని యాజమాన్యం చెబుతోంది. దీనికి తోడు ఆంధ్రప్రదేశ్లో రియల్ ఎస్టేట్ కుదేలవడం కారణంగా లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి తీసిన రాయి అమ్ముడు పోకపోవడంతో ఇటుక రాయి యాజమాన్యం చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటుక రాయి పరిశ్రమ వల్ల కొంత నష్టాలు కూడా ఉన్నాయి. ఇటుక రాయి బట్టీల నుండి వెలువడే పొగ పొల్యూషన్ వల్ల చుట్టుపక్కల పంటపొలాలు దెబ్బతింటమే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా పొల్యూషన్ వల్ల కొంత అనారోగ్యాలు గురవుతున్నారు. అందువల్ల ఇటుక రాయి పరిశ్రమ ఊరికి ఒక కిలోమీటర్ దూరంలో ఉండడం ఎంతైనా మంచిదని చుట్టుపక్కల గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.



సమగ్ర ప్రణాళికతోనే జిల్లా అభివృద్ధి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లా ఏర్పడి రెండేళ్ల అవుతోంది. జిల్లా సమగ్రాభివృద్ధి కోసం కావాల్సిన నిధులు, సమగ్ర ప్రణాళికలు లేకపోవడంతో జిల్లా వెనుకబాటు తనంలోనే ఉంది. 74 కిలోమీటర్ల సముద్రతీరం, విలువైన గ్రానైట్ క్యారీలు, ఆటోనగర్ ఏర్పాటుకు కావాల్సిన మౌలిక వనరులు, వేల ఎకరాల్లో ఆక్వా రంగం, రొయ్యల ఆధారిత పరిశ్రమలు, జీడిపప్పు పరిశ్రమలు, పారిశ్రామిక రంగ అభివద్ధికి అవసరమైన వనరులు జిల్లాలో పుష్కలంగా ఉన్నాయి. రాష్ట్రప్రభుత్వం నుంచి తగిన ప్రణాళికా బద్ధ కృషితో పాటు ప్రోత్సాహం లేకపోవడంతో జిల్లా సమగ్రాభివృద్ధికి నోచలేదు. జిల్లాలో సుమారుగా 3,700 పరిశ్రమలు ఉన్నాయి. వాటి ద్వారా సుమారు 44 వేల మందిఉపాధి పొందుతున్నారు. జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు మరింత తోడ్పాటు నందించాల్సి ఉంది. జిల్లా పారిశ్రామికాభివృద్ధి కోసం బ్యాంకర్ల ద్వారా అంకుర పరిశ్రమల ఏర్పాటుకు ఆర్థిక చేయూత నందించాల్సి ఉంది.జిల్లాలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, పర్యాటకరంగ అభివృద్ధి, ఆక్వా రంగ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు కృషి జరగాల్సిఉంది. వీటితో పాటు తయారీ రంగం, సేవా రంగాల్లో పలు పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాల్సిఉంది. ఖనిజాధార పరిశ్రమలు, వ్యవసాయ అధారిత పరిశ్రమలు,ఆహార రంగం, మెరైన్ ఆధారిత పరిశ్రమలు, టెక్స్టైల్ దాని అనుబంధ పరిశ్రమలు జిల్లా ఆర్థికాభివృద్ధికి ప్రధాన అంశాలుగా ఉన్నాయి. జిల్లాలో క్లస్టర్ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్ ప్రాజెక్టు కింద కొత్త ఫ్యాబ్రికేషన్ ప్రొడక్ట్స్ క్లస్టర్ (మెటల్ డోర్స్) ఏర్పాటు పరిశ్రమ అద్దంకిలో పురోగతిలో ఉంది. రొయ్యలు మరియు రొయ్యల ప్రాసెసింగ్ అనుబంధ పరిశ్రమలు,గ్రానైట్స్ కటింగ్ మరియు పాలిషింగ్, రైస్ మిల్లింగ్, డాల్ మిల్లింగ్, జీడిపప్పు ప్రాసెసింగ్, మిల్క్ చిల్లింగ్ మరియు ప్రాసెసింగ్ లాంటి ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు.హ్యాండ్లూమ్స్, పవర్ లూమ్స్ , సిల్క్ రీలింగ్ ,బిల్డింగ్ మెటీరియల్ అంటే బ్రిక్స్, స్టోన్ క్రషర్లు, మరియు ఆటోమొబైల్ కాంపోనెంట్స్ మరియు సర్వీసింగ్ సెక్టార్ పరిశ్రమలకు అపార అవకాశాలు ఉన్నాయి. స్పిన్నింగ్ మరియు వీవింగ్ పరిశ్రమలు 5 ఉన్నాయి. పొగాకు ప్రాసెసింగ్ పరిశ్రమ, మిర్చి ఆధారిత పరిశ్రమ(ఒలియోరెసిన్ తయారీ యూనిట్)ల ఏర్పాటుకు

ఆక్వా పార్క్ నమూనా చిత్రం

శ్రీకారం చుట్టారు. రంగంలో జిల్లా లోని బల్లికురవ, సంతమాగులూరు మండలాల్లో 37 బ్లాక్ గ్రానైట్ క్యారీ లీజులు 97.848 హెక్టార్లు, 75 కలర్ గ్రానైట్ లీజులు 291.41 హెక్టార్లలో ఉన్నాయి. జిల్లాలో ఫ్రోజెన్ రొయ్యల యూనిట్లు పనిచేస్తున్నాయి. ఆక్వా కల్చర్,హేచరీలు, ఫీడ్ యూనిట్లు ఉన్నాయి. ఇక్కడ నుంచి ఐరోపా దేశాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎగుమతులు జరుగుతున్నాయి. రొయ్యల ఉత్పత్తి , ఎగుమతులు గణనీయంగా పెంచడం ద్వారా ఆదాయాన్ని పెంచుకోవచ్చు. జిల్లాలోని నిజాంపట్నం వద్ద రూ.450 కోట్ల అంచనాలతో ఫిషింగ్ హార్బర్ నిర్మాణం జరుగుతోంది. చీరాల, వాడరేవు వద్ద రూ.450 కోట్లతో ఓపెన్ ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి టెండర్ల పనులు పూర్తి అయ్యాయి. హార్బర్ నిర్మాణం పనులు ప్రారంభించాల్సి ఉంది. ఆక్వా రంగానికి చేయూత కోసం జిల్లాలోని నిజాంపట్నం మండలం దిండి వద్ద 280 ఎకరాల్లో ఆక్వా పార్క్‌ను ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించారు. ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన, రాష్ట్రీయ కృషి వికాస్ యోజనల ద్వారా ఆక్వా పార్కు కోసం తొలుత రూ.250 కోట్లను కేటాయించారు. నిధుల కొరత కారణం పార్క్ ప్రాజెక్టు వ్యయాన్ని రూ.88 కోట్లకు కుదించారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా పీతలు, పండుగప్పలు,రొయ్యల హేచరీలు, సముద్ర ఆహార ఉత్పత్తుల ప్రాసెసింగ్ కేంద్రం, నీటి శుద్ధి కేంద్రం నిర్మించేందుకు ప్రతిపాదనలు చేశారు. ఆక్వా పార్క్ పనులు పూర్తి అయితే తీరప్రాంతం ఆర్థికాభివృద్ధి చెందుతుంది.



ప్రొ : దామెర్ల రవిచంద్(బుజ్జి)
డెల్టా కోల్డ్ ప్రెస్ ఆయిల్స్ & న్యాచురల్ ప్రొడెక్స్
రాజేష్ థియేటర్ వెనుక, 8వ వార్డు, రేపల్లె
మా వద్ద : కొబ్బరి, వేరుశనగ, నువ్వులు, సన్‌ఫ్లవర్, ఆవాలు , కుసుమలు, నల్ల నువ్వులు ఆముదం నూనెలు మీ కళ్ళ ముందే తయారు చేసి ఇవ్వబడును.
వివాహాది శుభకార్యములకు, పార్టీలకు, ఫంక్షన్లకుల ఆర్డర్లపై సప్లయ్ చేయబడును.
పచ్చళ్ళుకు వాడు పప్పునూనె లభించును.
సెల్ : 9000311155, 9440411155


MAY DAY
మేడే శుభాకాంక్షలు
శ్రీ షిరిడి సాయి బ్రిక్స్ వర్క్స
కొల్లూరు - బాపట్ల జిల్లా
అంతర్జాతీయ కార్మిక దినోత్సవం
మేడే సందర్భంగా కార్మికసోదరులకి మేడే శుభాకాంక్షలు
పి.మోహన శ్రీనివాసరావు
(పాలశ్రీను) ప్రొప్రయిటర్

MAY DAY
శుభాకాంక్షలతో..
ప్రపంచ కార్మికులంతా
ఏకం కావాలని కోరుతూ
కార్మిక దినోత్సవ 'మే డే'
శుభాకాంక్షలు
ప్రొ॥ పడితపు మధు
GSTIN NO: 37ALQPP7045R1ZY
MADHU TIMBER DEPO
9390600309
7382526309
మధు టింబర్ డిపో
గ్యాస్ గోడౌన్ దగ్గర, చెరుకుపల్లి, A.P-522309
దేవస్థానం యొక్క ధ్వజస్తంభములు మా ప్రత్యేకత

మేడే
శుభాకాంక్షలు
ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా కార్మికులకు
అందరికీ మేడే శుభాకాంక్షలు.
శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర బ్రిక్ వర్క్స
కొల్లూరు, బాపట్ల జిల్లా
వెలివల గోపికృష్ణ, ప్రొప్రయిటర్
సెల్ : 7396145555

MAY DAY
మేడే శుభాకాంక్షలు
శ్రీ వెంకట రమణ
టింబర్ డిపో & సామిల్
భాస్కర్ థియేటర్ దగ్గర, తెనాలిరోడ్, చెరుకుపల్లి, ఏ.పి-522 309
మా వద్ద బలార్షా టేకు, వేగిస,మహారాష్ట్ర, వేప, బందారు, మద్ది సాలు, లాగ్స్ & సైజులు లభించును
దేవస్థానం యొక్క ధ్వజ స్థంభములు మా ప్రత్యేకత
ప్రొప్రయిటర్
పడితపు వెంకటరమణ
సెల్ : 9393663369, 8019226204

MAY DAY
మేడే శుభాకాంక్షలు
ప్రపంచ కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలతో
శ్రీ లక్ష్మీతిరుపతమ్మ బ్రిక్‌వర్క్స
కిష్కిందపాలెం, కొల్లూరు మండలం
బాపట్ల జిల్లా
జి.రామచంద్రారెడ్డి
ప్రొప్రయిటర్
Cell : 9866414349

1 MAY
International WORKERS DAY
మేడే శుభాకాంక్షలతో..
సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం
చెరుకుపల్లి, బాపట్ల జిల్లా
సిహెచ్. భీమాబాయి
సబ్‌రిజిస్ట్రార్
మరియు కార్యాలయ సిబ్బంది

ఉపాధి కోసం వలసలు

విద్యకు దూరమవుతున్న బాల కార్మికులు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

పేద, బలహీనవర్గాల కుటుంబాల్లో జీవనం కష్టమైంది. దీంతో పాఠశాలలకు వెళ్లాల్సిన పిల్లలు విద్యకు దూరమై పనులకు వెళుతున్నారు. నిత్యావసర సరకుల ధరలు పెరిగిపోవడం ఇంటిలో ఒకరి సంపాదనతో కుటుంబం గడవడం కష్టంగా మారింది. పిల్లలు బాల కార్మికులుగా మారిపోతున్నారు. దీంతో వారి ఆరోగ్యం, ఎదుగుదల కుంటుపడుతుంది.అంతర్జాతీయ కార్మిక సంస్థ ప్రకారం బాల కార్మికులు ముందుగానే వయోజన జీవితాన్ని గడుపుతారు ఎక్కువ గంటలు తక్కువ జీతాలకు పని చేస్తారు. దాని వలన వారి శారీరక మరియు మానసిక అభివద్ధి పాడవుతుంది. పిల్లలు వారి కుటుంబాల నుంచి వేరుగా ఉంటూ విద్యావకాశాలను కోల్పోతే వారు మంచి భవిష్యత్ పొందలేరు. ఎవరైతే 6 నుంచి 14 సంవత్సరాల వయస్సు గల బాలలు పాఠశాలకు వెళ్ళడం లేదో వారందరినీ బాల కార్మికులుగా భావిస్తారు. మన దేశంలో బాల కార్మికులు పట్టణాల కంటే గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. పని చేస్తున్న పిల్లలు 87 శాతం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నట్లు గుర్తించారు. 9.13 శాతం పట్టణ ప్రాంతాల్లో ఉన్నారు. సమాజంలో నెలకొన్న ఆర్థిక అసమానతల కారణంగా పిల్లలు బాల కార్మికులుగా మారిపోతున్నారు. స్వేచ్ఛ మరియు గౌరవం కలిగిన వాతావరణంలో పెరుగుతూ బడికి వెళ్ళి చదువు కోవలసిన పిల్లలు ఫ్యాక్టరీల్లో, హోటలు,ఇటుక బట్టీలు, దుకాణాల్లో మగ్గిపోతున్నారు. పిల్లలు మంచి పౌరులుగా పెరగడానికి విద్యా బోధనా అవకాశాలు అందించాల్సి ఉంది.దురదష్టవశాత్తు పిల్లలు పెద్ద నిష్పత్తిలో వారి ప్రాథమిక హక్కులను కోల్పోతున్నారు. బాల కార్మికులుగా పలు అసంఘటిత రంగాల్లో పని చేస్తున్నారు. వారిలో కొంత మంది పేదరికం కారణంగా నిర్బంధంగా స్వేచ్ఛ లేకుండా పని చేస్తున్నారు. అందువల్ల బాల కార్మికుల సమస్య మానవ హక్కుల సమస్య గా మారింది.

బాల కార్మికుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు

పిల్లలు ప్రమాదకరమైన మరియు అనారోగ్య పరిస్థితులలో తరచుగా చాలా గంటలు పనిచేయటం వలన శారీరక మరియు మానసిక హాని కలుగుతుంది. వారికి ఉబ్బసం, క్షయ లాంటి శ్వాస సంబంధిత సమస్యలు,సాధారణ బలహీనత, పెరుగుదల తగ్గడం, కీళ్ళ నొప్పులు,కంటి చూపు సన్నగించటం మరియు ఇతర కంటి సమస్యలు,మానసిక వైకల్యం లాంటి సమస్యలు రావచ్చు.

బాల కార్మికుల నిషేధం మరియు నియంత్రణ చట్టం 1986

14 సంవత్సరాల వయస్సు నిండని పిల్లలు పనిచేయటాన్ని ఈ చట్టం నిషేధిస్తుంది. ఈ చట్టం ద్వారా పిల్లలను పనిలో పెట్టుకున్నవారికి పెద్దమొత్తంలో జరిమానాలు వేస్తారు. చట్టం విభాగం 14 నిబంధనల ఉల్లంఘన చేసినవారికి ఒక సంవత్సరం, కనీస మూడు నెలలు వరకు జైలు శిక్ష లేదా జరిమానా రూ.20 వేలు లేదా రెండింటిని విధిస్తారు.

భద్రత లేని అసంఘటిత రంగ కార్మికులు

ప్రజాశక్తి-బాపట్ల

అసంఘటిత రంగ కార్మికులకు భద్రత కరువైంది. పాలకులు మారుతున్నా అసంఘటిత రంగంలో కార్మికులు ఎదుగూ బొదుగూ లేక చాలీచాలని జీతాలతో జీవనం సాగిస్తున్నారు. ప్రభుత్వానికి ఆదాయ వనరులు సమకూర్చడంలో పరోక్షంగా ప్రధాన భూమిక నిర్వహిస్తున్న భవన నిర్మాణ కార్మికులపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తోంది. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా గతంలో అనేక పథకాలు అమలయ్యేవి. వీటిలో ప్రమాదవశాత్తు మరణించిన భవన నిర్మాణ కార్మికుడికి రూ.5 లక్షల ప్రమాద బీమా, కుటుంబంలో కుమార్తెకు గాని, కోడలుకు గాని ప్రసూతి పరిహారంగా రూ.20 వేలు అందజేసేవారు. అంగవైకల్యం జరిగితే రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు ఆర్థిక సాయం అందజేసేవారు. కార్మికుడు పనిచేసే సమయాల్లో పనికి కావలసిన పనిముట్లు ప్రభుత్వం సమకూర్చేది. గత ప్రభుత్వాలు ఇవన్నీ చే అమలు చేశాయి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్ర ప్రభుత్వం వీటిని తుంగలో తొక్కేసింది.

జిల్లాలో సుమారు లక్షకు పైచిలుకు అసంఘటిత రంగ కార్మికులు ఉన్నారు. వీరిలో భవన నిర్మాణం, ఆటో, హమాలీ, పారిశుధ్యం, పంచాయతీ, మున్సిపల్ కార్మికులు అనాదిగా అసంఘటిత రంగానికి పరిమితమయ్యారు. సిమెంటు, ఇనుము, ఇసుక, ఇతర గృహ నిర్మాణం అవసరాలకు కావలసిన మెటీరియల్ విక్రయాలతో ప్రభుత్వానికి పన్నుల రూపంలో పెద్దఎత్తున రాబడి లభిస్తోంది. అయితే ఆ రంగంలో పనిచేస్తున్న కార్మికులు అనేక పోరాటాల ఫలితంగా స్థాపించిన భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును గత తెలుగుదేశం, వైసీపీ ప్రభుత్వాలు నిర్వీర్యం చేశాయి. కార్మికుల సంక్షేమ బోర్డు నిధి కోసం రూ.10 లక్షలకు పైగా ఖర్చులతో నిర్మాణాలు జరుగుతున్న సంస్థలు, వ్యక్తుల నుంచి ఒక శాతం (చెస్) పన్ను చెల్లించాలి. దాని ద్వారా వచ్చే మొత్తాన్ని కార్మికుల సంక్షేమానికి వినియోగించాల్సి ఉంది. అయితే ప్రభుత్వాలు ఈ నిధిని ఇతర పథకాలకు మళ్లించేస్తున్నాయి. దీంతో కార్మికులకు అందాల్సిన సంక్షేమానికి తూట్లు పొడిచారు. అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సైతం కార్మికుల సంక్షేమ నిధిని దారి మళ్లించొద్దని పదేపదే రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించినప్పటికీ సుప్రీంకోర్టు ఆదేశాలను రాష్ట్ర ప్రభుత్వాలు తుంగలో తొక్కాయి.

గాలిలో దీపంలా హమాలీల బతుకులు

హమాలీల బతుకులు గాలిలో దీపంలా మారాయి. ప్రజలకు ప్రతినిత్యం అన్ని రకాల సేవలను అందించడంలో హమాలీల పాత్ర అత్యంత కీలకమైంది. ప్రభుత్వం హమాలీల సంక్షేమానికి, వారి ఆర్థిక వెసులుబాటుకు ఏ విధమైన చట్టాలను చేయలేదు. 50 యేళ్ల వయసు వచ్చేసరికి హమాలీలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు. ప్రధానంగా ఊపిరితిత్తులు, మోకాళ్లు, కీళ్ల సమస్యలతో బాధపడుతున్నారు. భవన నిర్మాణ కార్మికుల తరహాలో హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని దీర్ఘకాలంగా డిమాండ్ చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు పెడచెవిని పెడుతున్నాయి. వీరికి పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు. అయితే హమాలీలు అనేక వ్యాపార సంస్థల్లో పని చేస్తున్న కారణంగా వీరికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయలేమని కార్మిక శాఖ సాకు చూపుతోంది. ప్రభుత్వం పూర్తిస్థాయి కార్మికులుగా హమాలీలను గుర్తించి ఆర్థిక భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

ప్రైవేటు రంగంలో..

ప్రైవేటు రంగంలో వేలాది మంది కార్మికులు పనిచేస్తున్నారు. లారీలు, ఆటోలు, మినీ ట్రక్కులు నడుపుతూ జీవనం సాగించే వారిపై ఈ మధ్యకాలంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నూతనంగా ట్రాన్స్‌పోర్ట్ కార్మికుల చట్టం తెచ్చింది. ఇప్పటికే డీజిల్, పెట్రోల్ ఇంధన ధరలు పెరిగి ఆ రంగం కష్టాలను ఎదుర్కొంటోంది. బిజెపి ప్రభుత్వం తెచ్చిన నూతన చట్టంతో ట్రాన్స్‌పోర్ట్ కార్మికులు పెద్ద ఎత్తున జరిమానాలు చెల్లించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. శిక్షలు పడటం కూడా అనివార్యమైంది. అనుకోని పరిస్థితుల్లో ప్రమాదం జరిగితే డ్రైవర్ ఆ ప్రదేశంలోనే ఉండాలనే నిబంధన (హిట్ అండ్ రన్) చట్టంలో పొందుపరిచింది. చట్టంలో నిబంధనల ప్రకారం ప్రమాదం జరిగితే రూ.10 లక్షల జరిమానా, పదేళ్ళ జైలు శిక్ష వాహన చోదకులు అనుభవించాల్సి వస్తోందని రవాణా రంగంలో ఆందోళన వ్యక్తమవుతోంది. ఇతర వ్యవసాయ, కార్మిక అనుబంధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాజిక, ఆర్థిక భద్రత కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

భవన నిర్మాణ పనులు చేస్తున్న అసంఘటిత రంగ కార్మికులు

ఉసూరుమంటున్న రైసుమిల్లు కార్మికులు

- అమలు కాని కార్మిక చట్టాలు
- మోసం చేస్తున్న యాజమానులు

సిహెచ్ మణిలాల్

రేపల్లె తీర ప్రాంతంలో, పాత తెనాలి రెవెన్యూ డివిజన్ పరిధిలో డెల్టా ప్రాంతంలో వరిపంట ప్రధానంగా సాగు చేస్తారు. రేపల్లె ప్రాంతంలో, బాపట్ల జిల్లాలోని పలు ప్రాంతాల్లో గత 40 సంవత్సరాల నుంచి రైస్ మిల్లులు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. ఈ ప్రాంతం నుంచి ఇతర రాష్ట్రాలకు రైస్ ఎగుమతి గణనీయంగా జరిగేది. కానీ ఇప్పటి కేంద్ర ప్రభుత్వం వైఖరి వల్ల దేశవ్యాప్తంగా రైస్ ఎగుమతి తగ్గింది. ఈ నేపథ్యంలో రోజూ పని లేక రైస్ మిల్లులు ఆడక చిన్న మిల్లులు మూతవేటయటంతో రైస్ మిల్లు ముఠా కార్మికులకు ఏడాదిలో సగం రోజులు రైస్ మిల్ మీద ఆధారపడిన కార్మికులు ఉపాధి కోల్పోతున్నారు. ఒకపక్క కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ వ్యతిరేక విధానాల వల్ల ఉపాధి తగ్గటం, మరో పక్క కార్మిక శాఖ అధికారులు ఇతర శాఖల సిబ్బంది తమ పర్యవేక్షణ సక్రమంగా చేయకపోవడంతో యజమానులు కార్మిక చట్టాల్లో ఉన్న విధంగా న్యాయబద్ధంగా కార్మికులకు అమలు చేయవలసిన హక్కులు అమలు చేయకపోవడంతో రైస్ మిల్లుల మీద ఆధారపడిన కార్మికులు కష్టాల ఊబిలోకి నెట్టబడుతున్నారు.

రైస్ మిల్ కార్మికుల శ్రమ దోపిడీ..

చోద్యం చూస్తున్న కార్మిక శాఖ అధికారులు

చిన్నతరహా పరిశ్రమలుగా పరిగణించబడి గతంలో రైస్ మిల్లుల్లో కార్మికుల భద్రతకు అవసరమైన సదుపాయాలు తదితర అన్ని విషయాలను పరిశీలించి అనుమతిచ్చేవాళ్లు. కానీ ఇప్పుడు పేపర్ల మీద కార్మికుల భద్రతకు సదుపాయాలు ఉన్నట్లు అధికారులకు నమ్మకం కల్పించి రైస్ మిల్లులను కొనసాగిస్తున్నారు. కార్మిక చట్టాల్లో ఉన్న పద్ధతుల ప్రకారం రైస్ మిల్లులో పనిచేసే ప్రతి కార్మికుడికి ఐడి కార్డు ఇవ్వాలి. అదే విధంగా పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి. ప్రమాద బీమా అమలు చేయాలి. బోనస్, గ్రాట్యూటీ అమలు చేయాలి. ధరలు పెరిగినా దానిలో భాగంగా వేతనాలు పెంచాలి. ప్రభుత్వ సెలవులు అమలు చేయాలి. కార్మికుల పని ప్రదేశంలో విశ్రాంతి తీసుకోవడానికి భోజన శాలలు, మరుగుదొడ్లు, మంచినీళ్ల ఏర్పాటు చేయవలసి ఉన్నది. కానీ చట్టంలో అనేక హక్కులు పొందుపరిచినప్పటికీ రైస్ మిల్లుల్లో పనిచేస్తున్న కార్మికుల్లో 75 శాతం మందికి ఎటువంటి గుర్తింపు కార్డులు యజమానులు ఇవ్వటంలేదు. పిఎఫ్ వాటా డబ్బులు కట్టకుండా ఎగవేస్తున్నారు. అక్కడక్కడా పెద్ద మిల్లుల్లో పీఎఫ్ జమ చేస్తున్నప్పటికీ 50 మంది కార్మికులు పనిచేస్తే 10 లేదా 15 మందికి పిఎఫ్ కడతారు. అది కూడా యజమాని వాటా నుంచి నేరుగా చెల్లించకుండా మొత్తం 50 మంది కార్మికులు పనిచేసిన దానిలో పర్సంటేజ్ మినహాయించి 15మంది వరకు జమ చేస్తారు. పిఎఫ్ అందరికీ జమచేయాలని కోరితే 'మీరు నెలలో కచ్చితంగా 27 రోజులు పనిచేయాలి, రోజు వస్తున్నారా? రావటం లేదు కదా! సొంత పనులని, ఆరోగ్య సమస్యలని రానప్పుడు మీకెందుకు పిఎఫ్ కట్టాలి, మేము కట్టలేము' అని కార్మికులపై బెదిరింపులకు పాల్పడుతున్నారు. ప్రతి కార్మికుడికి ఏడాదికి ఒకసారి బోనస్ ఇవ్వాలని చట్టంలో ఉన్నప్పటికీ 30 నుంచి 50 మంది పనిచేస్తున్నా మిల్లులో 10 మందికి, అంతకన్నా తక్కువ పనిచేస్తున్న చిన్న మిల్లులో ఐదుగురికి బోనస్ ఇస్తూ మిగిలిన కార్మికులందరికీ పంచుకోండి, మేము ఇంతే ఇస్తాం ఇవ్వలేం అంటూ చేతులు దులుపుకుంటున్నారు. ప్రతి కార్మికుడికి ఈఎస్ఐ అమలుచేసి చట్టాల్లో ఉన్న దాని ప్రకారం కార్మికుల అనారోగ్య సమయంలో ఈఎస్ఐ ప్రకారం ఆదుకోవలసి ఉన్నప్పటికీ చాలామంది కార్మికులు ఈఎస్ఐ పరిధిలోకి రావడం లేదు. ఒకవేళ ఈఎస్ఐ పరిధిలోకి వచ్చినా దగ్గరిలో సరైన ఈఎస్ఐ అనుమతి హాస్పిటల్ లేకపోవడంతో ప్రైవేట్ వైద్యుల దగ్గరకు వెళ్లక తప్పడంలేదు. అనారోగ్యానికి గురైనప్పుడు, ధాన్యం బస్తాలు, తవుడు, రైస్ బస్తాలు మీద పడటంతో కాళ్లు చేతులు విరగటం లాంటివి జరిగినా ఈఎస్ఐ వైద్యం అందుబాటులో లేకపోవడంతో వేల రూపాయలు కార్మికుడి వ్యక్తిగతంగా ఖర్చుచేసి ప్రైవేట్ వైద్యం పొందవలసి వస్తోంది. సెలవుల సంగతి అయితే ఒక్క మేడే మినహాయించి ఏ సెలవులు లేవన్నట్లు వాళ్లు చెప్పిందే వేదం అన్నట్లు అమలు జరుగుతోంది. లేబర్ హాలిడేస్ ఉన్నప్పటికీ అమలు చేయరు. పండుగల సందర్భంగా కూడా కచ్చితంగా మిల్లుకు వచ్చి ఒక పూటైనా పనిచేసి వెళ్లాలని, మంచి రోజు తాము వ్యాపారాలు చేసుకోవాలి అని హుకుం జారీ చేస్తున్నారు. లేబర్ హాలిడేస్ సమయంలో కనీసం కార్మిక శాఖ అధికారులు రైస్ మిల్లు పనిచేస్తున్నప్పటికీ అటువైపు తొంగిచూడరు. సెలవులు అమలు చేయకుండా బలవంతగా పనిచేయిస్తారు. రైస్ మిల్ ముఠావర్కర్లు, మిల్లు డ్రైవర్లు, స్వీపర్లు, ఇతర కార్మికుల పరిస్థితి అయితే మరీ దయనీయంగా ఉంది. వీళ్లకు అమలు చేయవలసిన కూలిరేట్లు కార్మిక శాఖలో తక్కువగా ఉండటంతో రోజుకు 300 లేదా 400 రూపాయలు ఇస్తూ వాళ్లతో గొడ్డుచాకిరీ చేయించుకుంటారు. ఒకరకంగా మాట్లాడాలంటే వాళ్లను చాలా చులకనగా చూస్తూ అన్ని రకాల పనులు ఊడవడం, కడగటం, శుభ్రం చేయడం పనులు చేయిస్తున్నారు. ఎటువంటి సేఫ్టీ పరికరాలు, గ్లౌజులు, మాస్కులు కూడా లేకపోవడంతో అనారోగ్యం పాలవుతూ పనిచేయవలసిన పరిస్థితి ఏర్పడింది. అదే విధంగా గుమస్తాలకు మిల్లులో పనిచేస్తున్న మొత్తం కార్మికులపై అజమాయిషీ చెలాయించే విధంగా ప్రోత్సహించడం, ఆ గుమస్తాలు కూడా సరైన వేతనాలు అమలు చేయకపోవడం, రోజువారి వచ్చే మామూళ్ల ద్వారా వచ్చే వాటిని వాటాలుగా కార్మికులు, గుమస్తాలు పంచుకోండి అని తగాదాలు యజమానులే పెడతారు. నెలకు గుమస్తాలకు కూడా రూ.7,000 నుంచి రూ.10,000 లోపు వేతనాలు ఇస్తూ వాళ్ల పొట్ట కూడా కొడుతున్నారు.

సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గం

బాపట్ల జిల్లా మరియు రేపల్లె ప్రాంతంలో రైస్ మిల్లర్స్ యజమానులు కార్మికులకు ఉన్న హక్కులను హరిస్తూ వాళ్ళ శ్రమదోపిడీ చేస్తూ ఉన్నారు. మేడే స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై, ఉపాధి కల్పించాలని, కార్మిక చట్టాలను రైస్ మిల్ కార్మికులందరికీ అమలు చేయాలని రైస్ మిల్లు కార్మికులందరూ చైతన్యంతో పోరాటంలో భాగస్వామ్యం కావాలని, అప్పుడు మాత్రమే రైస్ మిల్లులో పనిచేస్తున్న అన్ని విభాగాల్లో కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని సిఐటియు బాపట్ల జిల్లా కమిటీ పిలుపునిస్తోంది.

(వ్యాసకర్త సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు)

ఉద్యమాల కమ్యూనిస్టు యోధులు

ప్రజాశక్తి-బాపట్ల

ఎందరో పోరాట యోధులకు బాపట్ల కేంద్ర బిందువుగా నిలిచింది. కమ్యూనిస్టు దిగ్గజాలు మోటూరు హనుమంతరావు, కొరటాల సత్యనారాయణ, మాకినేని బసవపున్నయ్య ఉద్యమాలకు ఊపిరి పోశారు. కమ్యూనిస్టు సిద్ధాంతాలను సాహిత్య రూపంలో చెయ్యెత్తి జై కొట్టిన వేములపల్లి కమ్యూనిస్టు భీష్ముడుగా వినతికెక్కారు. కొల్లా వెంకయ్య, చివుకుల శేషశాస్త్రిని పోలీసులు చెట్టుకు కట్టేసి కాల్చి చంపేశారు. పుచ్చలపల్లి సుందరయ్య, చంద్ర రాజేశ్వరరావు నాయకత్వంలో బాపట్ల ప్రాంతంలో ఎన్నో ఉద్యమాలు జరిగాయి.

'బాపట్ల ప్రాంత అరుణ తారలు'పై
మేడే సందర్భంగా ప్రజాశక్తి అందిస్తున్న ప్రత్యేక కథనం..

కమ్యూనిస్టు పార్టీ అగ్రనేతల కేంద్ర బిందువుగా బాపట్ల ప్రాంతం ఎన్నో ప్రజా పోరాటాలకు వేదికైంది. కొల్లా వెంకయ్య, చివుకుల శేషశాస్త్రి, కొరటాల సత్యనారాయణ, పుచ్చలపల్లి సుందరయ్య, మాకినేని బసవ పున్నయ్య, మోటూరు హనుమంతరావు, చంద్ర రాజేశ్వరరావు వంటి కమ్యూనిస్టు పోరాట యోధులు ఈ ప్రాంతంలో పీడిత తాడిత జనావళి కోసం ఉద్యమాలు నడిపారు. ఇందులో అనేకమంది శాసనసభకు, లోక్‌సభకు ప్రాతినిధ్యం వహించారు. ప్రజా ప్రతినిధులుగా ఉంటూనే ప్రజా పోరాటాలను ముందుండి నడిపారు.

సాయుధ పోరాటాలకు వేదికగా నిలిచిన బాపట్ల

నిజాం పాలనకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో 1947-50 మధ్యకాలంలో ఆంధ్ర రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో కూలి రేట్ల పెంపు కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం, పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా సమసమాజ స్థాపన ధ్యేయంగా అనేక పోరాటాలు చేశారు. అప్పటి పాలకులు ఈ పోరాటాన్ని అణచివేశారు. కమ్యూనిస్టులపై నిర్బంధకాండ కొనసాగించారు. దున్నేవానికే భూమి దక్కాలని, భూస్వామ్య వ్యవస్థ, నిజాం పాలన అంతం కావాలని జరిగిన పోరాటంలో తెనాలి, పెదనందిపాడు ప్రాంతాల్లోని 14 మంది కమ్యూనిస్టు యోధులు పోలీసుల తుపాకీ తూటాలకు బలయ్యారు. ఇందులో బొందలపాటి అమ్మయ్యను 1950 మే 2న పోలీసులు అరెస్టు చేసి అక్కడే కాల్చి చంపారు. పెద్దిపాక ప్రకాశం, నాగభైరు వీరయ్య, పోకూరి రంగారావు, సరికొండ అప్పలరాజు, కరణం శ్రీరాములు, బత్తుల ధనుంజయుడు, బండారు వెంకటప్పయ్య, బాపట్లకు చెందిన చివుకుల శేషశాస్త్రి, ముక్తినూతల లక్ష్మీనారాయణ, కస్తూరి కుటుంబరావు, సత్య సూర్య బాలానందం, బండారు వెంకటేశ్వర్లు, శెట్టి సుబ్బారావులను అమానుషంగా కాల్చి చంపారు.

తీర ప్రాంత కమ్యూనిస్టు యోధుడు మాకినేని..

తీర ప్రాంత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతల్లో మరో అగ్ర నాయకుడు మాకినేని బసవ పున్నయ్య. చెరుకుపల్లి సమీపంలోని తూర్పుపాలెంలో 1914 డిసెంబర్ 14వ తేదీన జన్మించారాయన. కమ్యూనిస్టు ఉద్యమానికి ఊపిరిపోసిన అనేక కార్యక్రమాల్లో మాకినేని కీలకపాత్ర పోషించారు. 1952-66 మధ్య రాజ్యసభ సభ్యులుగా పనిచేశారు. కారల్ మార్క్స్, లెనిన్ సిద్ధాంతాలకు కట్టుబడి జీవితాంతం కమ్యూనిస్టు పార్టీకే అంకితమైన పోరాటయోధుడు బసవ పున్నయ్య.

కర్లపాలెం ప్రాంతంలో ఉద్యమాలు నడిపిన పుచ్చలపల్లి..

దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతల్లో ఒకరైన పుచ్చలపల్లి సుందరయ్య కర్లపాలెం ప్రాంతంలోని బొడ్డు నాగిరెడ్డి స్వగృహంలో ఉండి ప్రజా ఉద్యమాలు నడిపారు. అనేక పోరాటాలకు న్యాయకత్వం వహించారు. నరసాయపాలెం గ్రామంలోని రహస్య ప్రాంతంలో ఉండి అనేక ఉద్యమాలకు శ్రీకారం చుట్టారు. కమ్యూనిస్టు హనీఫ్, దోనె మోషే, మానం రామారావు వంటి వారు ఈ ఉద్యమాల్లో పాల్గొన్నారు.

పోరాట యోధుడు చివుకుల శేషశాస్త్రి

బాపట్లలో చివుకుల శేషశాస్త్రి స్మారక స్తూపం (ఇన్‌సెట్‌లో) చివుకుల శేషశాస్త్రి

నరసాయపాలెం గ్రామానికి లెనిన్ గ్రాండ్‌గా పేరు ఉంది. ఇక్కడ ఎన్నో పోరాటాలకు ఈ గ్రామం కేంద్ర బిందువుగా ఉంది. అదేవిధంగా బాపట్ల పట్టణంలో ఉప్పర పాలెం కమ్యూనిస్టు ఉద్యమాల పురిటి గడ్డగా నిలిచింది. రహస్య స్థావరాలలో ఉద్యమాలు నడిపిన పలువురు కమ్యూనిస్టు యోధులను పోలీసులు కాల్చి చంపిన ఉదంతాలు ఉన్నాయి. కమ్యూనిస్టు డెన్‌గా ఉప్పరపాలెం కమ్యూనిస్టు చరిత్రలో నిలిచింది. ఈ ప్రాంతాన్ని కేంద్రంగా చేసుకొని పాత బాపట్ల తాలూకాలో కమ్యూనిస్టు ఉద్యమాలను నడిపారు చివుకుల శేషశాస్త్రి.

అక్షర లక్షల పోరాటయోధుడు మోటూరు..

1917లో ఉమ్మడి గుంటూరు జిల్లా రేపల్లె తాలూకా వెల్లటూరులో రైతు కుటుంబంలో పుట్టిన మోటూరు హనుమంతరావు ఒక ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపారు. ఎంహెచ్‌గా ఆయన సుపరిచితులు. పాఠశాల దశలోనే స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిని అందిపుచ్చు కున్నారు. 1930 నుంచే రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనడం ప్రారంభించారు. విద్యార్థి ఉద్యమంలో చురుకైన పాత్రధారి ఆయన. 1943లోనే గుంటూరు జిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి అయ్యారు. రాష్ట్రంలోనూ, దేశంలోనూ కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రత్యేక స్థానం ఆక్రమించిన ఆయన ఉద్యమ నిర్మాణంలో కీలకపాత్రధారి అయ్యారు. కొరటాల సత్యనారాయణతో సహా ఎందరికో పార్టీ సభ్యత్వం ఇచ్చారు. 1949 మేలో అరెస్టయ్యారు. 1952లో విడుదలైన వెంటనే రేపల్లె నియోజకవర్గం నుంచి ఉమ్మడి మద్రాసు రాష్ట్ర శాసనసభకు పోటీ చేసి రాష్ట్ర మంత్రి కల్లూరి చంద్రమౌళిపై విజయం సాధించారు.

సామ్యవాద ఉద్యమాల ఆద్యుడు కొరటాల

తెలుగునాట సామ్యవాద ఉద్యమానికి ఆద్యులలో కొరటాల సత్యనారాయణ ఒకరు. పాఠశాల దశలోనే న్యాయ పోరాటానికి తొలి అడుగులు వేశారు. 1923 సెప్టెంబర్ 24న అమర్తలూరు మండలం ప్యాపర్రు గ్రామంలో జన్మించారు. 1938-39 తురిమెళ్ల పాఠశాలలో పరీక్షా విధాన పద్ధతిని వ్యతిరేకించి 11 రోజులు ఉద్యమం చేశారు. మోటూరు హనుమంతరావు ప్రభావంతో సత్యనారాయణ కమ్యూనిస్టు ఉద్యమానికి ఆకర్షితులయ్యారు. రేపల్లెలో విద్యను అభ్యసిస్తుండగా అక్కడ లావు బాలగంగాధరరావుతో ఏర్పడిన పరిచయంతో పార్టీలో ఎదిగారు. పొలిట్‌బ్యూరో సభ్యుడుగా విశేష సేవలు అందించారు. 1962లో కమ్యూనిస్టు పార్టీ రేపల్లె నియోజకవర్గం నుంచి గెలుపొందారు. 1978లో సిపిఎం అభ్యర్థిగా ఇదే నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. ఇలా ఎంతోమంది కమ్యూనిస్టు పోరాట యోధులు బాపట్ల ప్రాంతంలో పోరాటాలు చేశారు.

రాజకీయ భీష్ముడు కొల్లా వెంకయ్య..

నరసాయపాలెం కేంద్రంగా అనేక ఉద్యమాలను నడిపారు కొల్లా వెంకయ్య. పార్లమెంటు సభ్యులుగా ఎన్నికయ్యారు. నరసాయపాలెం గ్రామంలో కొల్లా వెంకయ్య నిలువెత్తు విగ్రహం ఏర్పాటు చేశారు. ఎన్నో చారిత్రాత్మక పోరాటాలకు వెంకయ్య అగ్రభాగాన ఉండి కదం తొక్కి ఉద్యమాలను ముందుకు నడిపేవారు. నల్లమడ రైతు సంఘాన్ని స్థాపించడంలో కొల్లా వెంకయ్య చేసిన కృషి ప్రశంసనీయమనే పేర్కొనాలి. 1952లో పొన్నూరు శాసనసభ్యులుగా కొల్లా వెంకయ్య పనిచేశారు. ఆ తర్వాత తెనాలి పార్లమెంటు నుంచి పాలెం ఎంపీగా ఎన్నికయ్యారు. అనేక రైతు ఉద్యమాలకు చివరి శ్వాస వరకు ఆయన పోరాటం చేశారు. ఎందరో కమ్యూనిస్టు అగ్ర నాయకులు కొల్లా వెంకయ్య సారథ్యంలో పనిచేశారు.

రైతు శ్రేయస్సే సహకార సంఘాల ధ్యేయం

కైతేపల్లి ఎపిసిఎస్ ఛైర్మన్ బండ్రెడ్డి సాంబశివరావు

ప్రజాశక్తి-రేపల్లె

రైతు శ్రేయస్సే సహకార సంఘాల ప్రధాన ధ్యేయమని కైతేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఛైర్మన్ బండ్రెడ్డి సాంబశివరావు అన్నారు. సొసైటీ కార్యాలయ ఆవరణలో ప్రజాశక్తితో ఆయన మాట్లాడారు. సహకార సంఘాల ద్వారా ఎరువులు విక్రయిస్తూ రైతులకు అండగా నిలుస్తున్నట్లు తెలిపారు. 1923లో సహకార సంఘాలను ఆనాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. రైతులు పెట్టుబడి కోసం ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించి అప్పులపాలు కాకుండా రుణాలు అందించి, ఆర్థికంగా బలోపేతం చేయడమే సహకార సంఘాల ఉద్దేశమని వివరించారు. ఆనాటి సహకార సంఘాల స్ఫూర్తి నేటికీ కొనసాగుతున్నదని తెలిపారు. మండలంలోని కైతేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం అభివృద్ధి పథంలో ఉందని అన్నారు. 1979లో 13మంది సభ్యులతో ఏర్పడిన తమ సంఘం పరిధిలోని వివిధ గ్రామాల్లోని 850 మంది సభ్యులు ఉన్నట్లు తెలిపారు. అందులో 450 మంది సంఘం పరిధిలో రుణాలు కలిగి ఉన్నట్లు తెలిపారు. సహకార సంఘం పరిధిలోని గ్రామాల సభ్యులతో ఎరువులు రూ.కోటి, రుణాలు రూ.5.40 కోట్లు టర్నోవర్‌లో ఉన్నట్లు తెలిపారు. దీనితోడు తమ సహకార సంఘంలో బొందలగరువు, వడ్డీవారిపాలెం, 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉన్న గోదాములు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లాలోనే 2022-23కు గాను రుణాల వసూళ్లలో నూరుశాతం పూర్తి చేసి.. జిల్లాలో ప్రథమ స్థానం అందుకున్నట్లు తెలిపారు. 2023-24కు సంబంధించి రుణాల వసూలు 98 శాతం వరకు పూర్తయినట్లు తెలిపారు. సంఘ పరిధిలో 850 మంది రైతులు సభ్యులుగా ఉండడంతో చిన్నపాటి గోదాంలో రైతులకు సరిపడా ఎరువులు నిల్వ ఉంచడానికి ఇబ్బందులు ఎదురయ్యేవని తెలిపారు. రైతులకు అన్ని రకాల ఎరువులు, మందులు సహకార సంఘం పరిధిలో పాలకమండలి ఛైర్మన్, సభ్యులు దశలవారీగా, సీజన్ల వారీగా అందుబాటులో ఉంచి రైతులకు మేలు జరిగేలా చూస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం నూతన గోదాం నిర్మాణంతో ఆ ఇబ్బందులు తొలగిపోయాయని తెలిపారు. రూ.40 లక్షలతో కైతేపల్లిలో నూతన గోదాము నిర్మించామని తెలిపారు.

ప్రతి సభ్యుడికీ సహకారం అందిస్తాం

కైతేపల్లి సహకార సంఘం పరిధిలో ఉన్న 850 మంది సభ్యులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటున్నట్లు ఛైర్మన్ బండ్రెడ్డి సాంబశివరావు తెలిపారు. సభ్యులకు రుణాలు, ఎరువులు అందిస్తూ ఇతర సమస్యలు తలెత్తకుండా చూసుకుంటున్నట్లు తెలిపారు. సీజన్ల వారీగా రైతులకు కావాల్సిన మందులు, ఎరువులు అందుబాటులో ఉంచుతున్నామని అన్నారు. సంఘ పరిధిలో ప్రతి సభ్యుడికీ పాలక మండలి ఛైర్మన్, సభ్యులు, సిబ్బంది సహకారాలతో అన్ని విధాలుగా న్యాయం చేస్తున్నట్లు చెప్పారు.

మేడే స్ఫూర్తితో ...

మతోన్మాద బిజెపిని, దాని మిత్ర పార్టీలను ఓడించండి

సిహెచ్ మజుందర్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికలు మే 13న జరగనున్నాయని, ఈ ఎన్నికలలో కార్మిక, ప్రజా వ్యతిరేక బిజెపిని, దాన్ని మిత్ర పార్టీలను మేడే స్ఫూర్తితో ఓడించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సి హెచ్.మంజుదర్ పిలుపు నిచ్చాడు. బిజెపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు మోడీ గ్యారెంటీ పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. వికసిత భారత్ మరియు రామరాజ్యం గురించి భ్రమలు సష్టించి ధరల పెరుగుదల ,నిరుద్యోగం, రోజువారి సమస్యల నుంచి దష్టిని మళ్లించడం ద్వారా ప్రజల్లో ఉన్న అసంతప్తిని, అగ్రహాన్ని తటస్థం చేయాలని భావిస్తున్నాడు. సామ,దాన భేద దండో పాయాలను ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. అందుకు కోసం తమ భారీ వన రులను బిజెపి ప్రభుత్వం మోహరి స్తుందన్నారు. కండ బలం, ధన బలంగా రాజ్యాధికారాన్ని ఉపయోగించి ఇతర రాజకీయ పార్టీలలో ఉన్న అవకాశవాదులను బలహీన, నాయకులను ఆకర్షించి బిజెపిలోకి చేర్చుకోవడం లేదా బెదిరించడం చేస్తున్నారని తెలిపారు. బిజెపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావటం ఖాయం అనే భ్రమలను కలిగించేందుకు కార్పొరేట్ మీడియా పూర్తిస్థాయిలో పని చేస్తున్నట్లు తెలిపారు. మోడీ హామీల ప్రకటనలను మీడియా ముంచేత్తుతున్నట్లు తెలిపారు. మరొకవైపు దేశంలోని శ్రామిక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర రంగాల ఫెడరేషన్లు దేశంలోని రైతులకు ప్రాతినిధ్యం వహిస్తున్న సంయుక్త కిసాన్ మోర్చా సమస్యలు స్పష్టమైన రాజకీయ పిలుపును ఇచ్చినట్లు తెలిపారు. భారత ప్రజలను మరియు దేశాన్ని రక్షించడానికి రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వాన్ని ఓడించి దేశాన్ని, దేశ ప్రజలను రక్షించు కోవాలని పిలుపునిచ్చినట్లు తెలిపారు. అనేక కార్మిక సంఘాలు సాధారణంగా కార్మికుల ఆర్థిక మరియు వత్తి సంబంధిత సమస్యలను లేవనెత్తడానికి మాత్రమే పరిమితమైనటు తెలిపారు.బిజెపి ప్రభుత్వం కార్మికుల వేతనాలు, పని పరిస్థితులు కష్టపడి సాధించుకున్న హక్కులపై దాడి చేయడం ద్వారా దేశీయ మరియు విదేశీ బడా కార్పొరేట్లకు ప్రయోజనం చేకూర్చే విధానాలను అనుసరిస్తున్నట్లు తెలిపారు. పదేపదే విజ్ఞప్తులు చేసినా, ప్రదర్శనలు ర్యాలీల ద్వారా నిరసన తెలిపితే అరెస్టు చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు. గీత 10 సంవత్సరాల్లో అనేకసార్లు సార్వత్రిక సమ్మెలో కోట్లాది మంది కార్మికులు పాల్గొన్నప్పటికీ బిజెపి ప్రభుత్వం తన విధానాలను మార్చుకునేందుకు సిద్ధపడలేదన్నారు. కార్మిక సంఘాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైనప్పటికీ పార్లమెంట్ సమావేశానికి ప్రతిపక్ష సభ్యులు గైర్హాజరైన సమయంలో మూడు లేబర్ కోడ్‌లను అందించుకున్నట్లు తెలిపారు. కార్మికుల సమస్యలను వినేందుకు కార్మిక సంఘాలతో చర్చించేందుకు కూడా సిద్ధంగా లేదన్నారు. 2017 తర్వాత ఇంతవరకు దేశంలోని ముఖ్యమైన ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ కూడా నిర్వహించ లేదని తెలిపారు. సాధారణంగా ప్రతి ఏడాది ఈ సమావేశం నిర్వహించాల్సి ఉన్నట్లు ఆయన తెలిపారు. కార్మిక వర్గం సంపూర్ణంగా మద్దతు ఇచ్చిన చారిత్రాత్మక రైతు పోరాటం కారణంగా మూడు నల్ల చట్టాలను రద్దు చేయాల్సి వచ్చినట్లు తెలిపారు. ప్రజల ఒత్తిడితో ఒక అడుగు వెనక్కి వేయాల్సి వచ్చినప్పటికీ మళ్లీ తన వినాశకరమైన విధా నాలను కొనసాగించటానికి వ్యవసాయాన్ని కార్పొరేటరీకరణ చేయ టానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. అదే సమయంలో ఆర్‌ఎస్‌ఎస్ మరియు దాని అనుబంధ సంస్థలు మతత త్వాన్ని వ్యాప్తిజేస్తున్నట్లు తెలిపారు.కార్మికుల పని మరియు జీవన స్థితులపై దాడికి వ్యతిరేకంగా వారు చేస్తున్న ఐక్య పోరాటాలను కూడా ఈ చర్యలు బలహీన పరుస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రమాదకర పరిస్థితులు బిజెపి కార్పొరేట్ మతతత్వ కూటమి బంధాన్ని ఓడించాలని కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోనూ రాష్ట్ర ప్రయోజనాలను తుంగలో తొక్కి తెలుగుదేశం ,జనసేన, బిజెపితో జతకట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలో నోటా కంటే తక్కువ ఓట్లు వచ్చిన బిజెపితో ఆపార్టీలు కూటమిగా ఏర్పాటైనట్లు తెలిపారు. ప్రమాదాన్ని కార్మికులు గుర్తుతెరిగి బిజెపి కూటమిని ఓడించాలన్నారు. నిరంకుశ ఉద్యోగ, కార్మిక వ్యతిరేక వైసిపి ప్రభుత్వాన్ని కూడా తిరస్కరించాలన్నారు. దేశవ్యాప్తంగా బిజెపికి వ్యతిరేకంగా ఐక్యంగా ముందుకు వెళుతున్న ఇండియా వేదిక లోని కాంగ్రెస్ , వామపక్షాలను గెలిపించాలని కార్మిక వర్గానికి సిఐటియు విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఈ- శ్రమ్ కార్డుతో ప్రయోజనం

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

ఈ-శ్రమ్ కార్డు కార్మికులకు ప్రభుత్వం జారీ చేసే ప్రత్యేక కార్డు. ఈ కార్డు ద్వారా సదరు కార్మికుడు అసంఘటిత రంగంలోని వారని రుజువు చేస్తుంది. కార్మికులు తమ ప్రయోజ నాలను సులభతరంగా పొందేందుకు వీలు లభిస్తుంది. అసంఘటిత రంగ కార్మికులకు అందుబాటులో ఉన్న అన్ని ప్రయోజనాలు అందుతాయి. దేశంలో ఎక్కడైనా ఉపాధి పొందడం సులభమవుతుంది. డేటాబేస్‌లో వారికి సంబంధించిన డేటా వల్ల వారు పనిని సులభంగా పొందుతారు. అసంఘటిత రంగంలోని కార్మికులకు ఆర్థిక భద్రత కల్పించడంతోపాటు సంఘటిత రంగ కార్మికులతో సమానంగా ప్రయోజనాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ-శ్రమ పోర్టల్‌ను ప్రారంభించింది. ఈ పోర్టల్ ద్వారా దేశంలోని అసంఘటిత రంగ కార్మికులకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి అన్ని ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను వారికి అందజేయడమే ప్రభుత్వ ఉద్దేశం. ఇందుకోసం కూలీలకు ఈ-శ్రమ్ కార్డులు అందజేస్తారు. ప్రభుత్వ పథకాల నుంచి సులభంగా ఉపాధి అవకాశాలను చూపు తున్నారు. ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదైన కార్మికుడికి రూ.2 లక్షల ప్రమాద భీమా కవరేజీ ఉంటుంది. పోర్టల్‌లో నమోదైన కార్మికుడు ప్రమాదానికి గురై మరణించినా, పూర్తి అంగవైకల్యడుగా మారితే రూ.2 లక్షలు ఇస్తారు. పాక్షికంగా అంగవైకల్యం కలిగి ఉంటే ఈ బీమా పథకం కింద లక్ష రూపాయలకు అర్హులవుతారు. ఈ కార్డు ద్వారా అసంఘటిత రంగ కార్మికులకు ప్రధాన మంత్రి శ్రమయోగి మాన్‌ధన్ యోజన, స్వయం ఉపాధి కోసం జాతీయ పెన్షను పథకం, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, ప్రజా పంపిణీ వ్యవస్థ, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, జాతీయ ప్రభుత్వ పథకాలైన సామాజిక సహాయ పథకం, ఆయుష్మాన్ భారత్, నేత కార్మికులకు ఆరోగ్య పథకం, ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన, ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం ద్వారా ప్రయోజనం పొందే అవకాశం లభిస్తుంది. అసంఘటిత రంగంలో పనిచేసే 16 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన వారు ఈ కార్డు కోసం నమోదు చేసుకోవచ్చు. కార్మికుడు స్వయంగా లేదా ఈ-శ్రమ్ పోర్టల్ ద్వారా కామన్ సర్వీస్ సెంటర్‌ని సందర్శించడం ద్వారా నమోదు చేసుకోవచ్చు. నమోదు పూర్తిగా ఉచితం. పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ కోసం కార్మికుని పేరు, వత్తి, చిరునామా, విద్యార్హత, నైపుణ్యం వంటి సమాచారాన్ని ఇవ్వాలి.

ఈ-శ్రమ్ కార్డు పొందేందుకు అర్హులు వీరే....

ట్యూటర్, హౌస్ కీపర్, వంట మనిషి,గార్డ్,బ్యూటీ పార్లర్ వర్కర్,బార్బర్, చెప్పులు కుట్టేవారు, టైలర్, కార్పెంటర్, ప్లంబర్,ఎలక్ట్రీషియన్,పెయింటర్,టైల్ వర్కర్, వెల్డింగ్ వర్కర్, వ్యవసాయ కార్మికుడు, ఇటుకల బట్టీ కార్మికుడు, రాళ్ళు కొట్టేవాడు ,క్వారీ కార్మికుడు, శిల్పి,మత్స్యకారుడు, రిక్షా పుల్లర్,రిసెప్షనిస్ట్, దుకాణంలో పనిచేసే సేల్స్‌మ్యాన్ లేదా హెల్పర్, ఆటో డ్రైవర్, పంక్చర్ మేకర్, పశుపోషకులు, జొమాటో స్విగ్గీ డెలివరీ బాయ్, అమెజాన్ ఫ్లిప్‌కార్ట్ డెలివరీ బాయ్, కొరియర్ బాయ్స్ అర్హులు.

ఈ-శ్రమ్ కార్డ్ నమోదు కోసం ,...

పేరు, వత్తి వంటి వివరాలు ఉన్న శాశ్వత చిరునామా,విద్యా అర్హత వివరాలు,పని నైపుణ్యం మరియు అనుభవం వివరాలు, కుటుంబ సభ్యుల వివరాలు, ఆధార్ సంఖ్య, ఆధార్ కార్డ్‌తో లింక్ చేయబడిన చెల్లుబాటు అయ్యే మొబైల్ నంబర్ ఉండాలి. విద్యుత్ బిల్లు లేదా రేషన్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్, వయస్సు 18-59 సంవత్సరాల మధ్య ఉండాలి,

ఈ-శ్రమ్ కార్డ్ వల్ల ప్రయోజనాలు

60 ఏళ్ల వయస్సు వచ్చిన తర్వాత రూ.3వేలు (కనీస) పెన్షను పొందుతారు. 60 సంవత్సరాల వయస్సు లోపు ఏదైనా ప్రమాదం జరిగితే పూర్తి బీమా లభిస్తుంది. ఏదైనా ప్రమాదం జరిగితే రూ.1 లక్ష బీమా పొందవచ్చు. అనుకోని ప్రమాదం జరిగితే లబ్ధిదారుడు మరణిస్తే అన్ని రకాల ఆర్థిక ప్రయోజనాలు భార్యకు బదిలీ చేయ బడతాయి. ఈ-శ్రమ్ కార్డ్ ద్వారా నెలవారీ విరాళాన్ని అందించాల్సి ఉంటుంది. అదే మొత్తం భారత ప్రభుత్వం ద్వారా క్రెడిట్ చేయబడుతుంది.

బాపట్ల జిల్లా సమాచారం

బాపట్ల జిల్లా రెండేళ్ల క్రితమే నూతనంగా ఏర్పాటు అయ్యింది. 74 కిలోమీటర్ల సముద్రతీరం, గ్రానైట్ క్వారీలు, వేల ఎకరాల్లో ఆక్వా రంగం, రొయ్యల ఆధారిత పరిశ్రమలు, జీడిపప్పు పరిశ్రమలు, పారిశ్రామిక రంగ అభివద్ధికి అవసరమైన వనరులు పుష్కలంగా ఉన్నాయి.

జిల్లా విస్తీర్ణం	- 3.83 చదరపుకిలోమీటర్లు
టవీపాంతం	- 12,032 హెక్టార్లు
సముద్రతీరం	- 74 కిలోమీటర్లు
రెవెన్యూ డివిజన్లు	- 3
మండలాలు	- 25
రెవెన్యూ గ్రామాలు	- 278
గ్రామ పంచాయతీలు	- 459
శివారు గ్రామాలు	- 944
పట్టణ వార్డులు	- 95
పార్లమెంట్ నియోజకవర్గాలు	- 1 (బాపట్ల)
అసెంబ్లీ నియోజకవర్గాలు	- 6
గృహాలు	- 4.42 లక్షలు
జిల్లా జనాభా	- 15.87 లక్షలు
పురుషులు	- 7.89 లక్షలు
మహిళలు	- 7.98 లక్షలు
అక్షరాస్యులు	- 9.66 లక్షలు
ఎస్‌సి జనాభా	- 3.59 లక్షలు
ఎస్‌టిజనాభా	- 0.79 లక్షలు
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు	- 43
అంగన్‌వాడీ కేంద్రాలు	-1,855
పొదుపు సంఘాలు	- 35,167
ప్రాథమిక పాఠశాలలు	- 1,285
ప్రాథమికోన్నత పాఠశాలలు	- 233
ఉన్నత పాఠశాలలు	- 377
జూనియర్ కళాశాలలు	- 88

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా



కష్టజీవుల స్వేదంపై ప్రసరించిన మేడే

కష్టజీవుల స్వేదంపై ప్రసరించిన
ఎర్రని సూర్యకిరణం మేడే
ఎండిన జీవితం
చెమట చారికలతో మిగిలిన దేహంతో
నిరాశా ఆకాశాన్ని నింపుకున్న
కార్మికలోకానికి మేడే వెలుగై
హక్కుల రెక్కలను అందించింది

కార్మికుల స్వేదం మరిగి మరిగి
కరిగి కరిగి ఆకాశం నిండా ఎగిరి
సూర్యుడై వెలిగింది
మేడే రోజై వికసించింది
ఒళ్ళు హూనమై బతుకు భారమైన
శ్రమజీవుల కళ్ళల్లో మెరుపై ఎగిరింది
చెమట చుక్కలకు విలువను పెంచి
విశ్వమంతా ఎగిరింది
ఐక్యంగా పోరుసల్పితే ఆకాశమే హద్దని
కార్మికుల గుండె ధైర్యమైంది
ఉద్యమాల మార్గాన్ని నేర్పింది
మనిషిని మనిషి చేసే దోపిడీపై
నిరసన కేతనమై ఎగిసింది
శ్రామికుడి చేతికి గొప్ప ఆయుధమై
నిలిచింది

స్వార్థపు శక్తుల
దోపిడి నక్కల
ఆటలు ఇక సాగవని
అరుణ కంఠమై పోరెత్తింది
ఎగిరింది ఎర్రజెండాగా
అవని నిండా.. ఆకాశమంతా
నీ శ్రమ ఫలితంలో కార్మికుడా!
తొలి ఫలం నీదేనంటూ నినదించింది
అవని అంతా అరుణ నినాదమై
హోరెత్తింది మేడే మేడే మేడే

ప్రపంచ కార్మికులంతా ఒకటేనంటూ
ఐక్యతా కేతనమై ఎగిరింది
మానవత్వానికే మహోన్నత
సంకేతమైంది
అవని అంతా రెపరెపలాడుతూ
ఎగురుతుంది అదిగో ఎర్రెర్రని మేడే
జెండా!
ఎప్పటికీ ఎగురుతూనే ఉంటుంది మన
జెండా!

- వొరప్రసాద్